# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
9-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 357

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# ‘త్రి’వర్ణ విజయం

- మూడోసారి టి20 ప్రపంచకప్ ట్రోఫీ సొంతం
- టైటిల్ నిలబెట్టుకున్న తొలి జట్టుగా ఘనత
- ఫైనల్లో ఏకపక్ష విజయం
- 96 పరుగులతో న్యూజిలాండ్ చిత్తు
- చెలరేగిన సామ్సన్, ఇషాన్, అభిషేక్ శర్మ
- బుమ్రాకు 4, అక్షర్‌కు 3 వికెట్లు



అహ్మదాబాద్‌లో పరుచుకున్న ‘పరుగుల’ వెన్నెల యావత్ భారతాన్ని మురిపించింది. ఎందుకంటే ఈ ప్రపంచకప్ విజయం...దీని తాలూకు వచ్చే ఆనందం... ఓ పూటకే సరిపోదు.ఒక్క చోటికే పరిమితం కాదు. మొత్తం దేశాన్నే తమ క్రికెట్ అభిమాన ప్రవాహంలో ఉప్పొంగేలా చేసింది.ముచ్చటగా మూడోసారి ప్రపంచకప్‌ను ముద్దాడింది. 2019 వన్డే ప్రపంచకప్‌లో మనల్ని ఫైనల్ చేరకుండా సెమీస్‌లోనే వెళ్లగొట్టిన న్యూజిలాండ్ జట్టుకు... 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో మనగడ్డపై మనల్ని ముంచిన అహ్మదాబాద్ వేదికకు.. టీమిండియా రిటర్న్ గిఫ్ట్ ఇచ్చింది. 2026 టి20 ప్రపంచకప్‌లో భారత్ విజేతగానిలిచింది. డిఫెండింగ్ చాంపియన్‌గాకరీబియన్‌లో పట్టుకొచ్చిన టి20 ప్రపంచకప్‌ను సొంతగడ్డపైనా నిలబెట్టుకుంది. సెమీస్‌లోఇంగ్లండ్‌పై, ఇప్పుడు ఫైనల్లో న్యూజిలాండ్‌పై భారత బ్యాటింగ్ దళం గర్జించింది.

మిగతా 2లో

# అతివలకే అందలం

- కలెక్టర్లు, ఎస్పీలుగా అవకాశం ఉన్న చోట మహిళలను నియమిస్తున్నాం
- మూసీ ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారు
- బఫర్‌జోన్‌లో కట్టడాలకు ప్రత్యామ్నాయం చూపుతుంటే గగ్గోలు పెడుతున్నారు
- ఈ నెల 13న మూసీ రివర్‌ఫ్రంట్‌పైన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాం
- గాంధీ విజ్ఞాన కేంద్రానికి రూ. 200 కోట్లు ఖర్చు చేస్తే తప్పేంటి?



హైదరాబాద్: మహిళ మాటకు విశ్వసనీయత ఎక్కువగా ఉంటుందని.. అందుకే ప్రభుత్వ పాలనలో మహిళలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ వివిధ శాఖల్లో మహిళలకు కీలక బాధ్యతలు అప్పగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ముఖ్యమైన శాఖలకు మహిళలనే ఉన్నతాధికారులుగా నియమించామని అన్నారు. పలు జిల్లాలకు కలెక్టర్లుగా, అవకాశమున్న చోట ఎస్పీలుగా నియమించామని తెలిపారు. ఆదివారం ప్రజా భవన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

మిగతా 2లో

## మహిళాభివృద్ధి కోసం ‘స్వయం‘ బ్రాండ్...

- అమరావతిలో కార్యక్రమం ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు
- ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్‌తో కలిసి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తామని ప్రకటన
- డ్వాక్రా సంఘాలకు పూర్వ వైభవం తీసుకువస్తామని హామీ




# తెలంగాణ సినిమాకు పెద్దపీట

## గద్దర్ అవార్డుల్లో అత్యధికం స్థానికతకే

## తెలంగాణ కళాకారులకు.. టెక్నీషియన్లకు..

- నేపథ్యానికి.. చిన్న సినిమాలకు ప్రోత్సాహం
- రాజు వెడ్స్ రాంబాయి, దండోరా, చాంపియన్
- సినిమాలు తెలంగాణ నేటివిటీని ప్రతిబింబించేవే
- సీనియర్లనూ విస్మరించకుండా పురస్కారాలు

తెలుగు చిత్ర పరిశ్రమలో ఎట్టకేలకు తెలంగాణకు ప్రాధాన్యం పెరుగుతోంది. తెలంగాణకు చెందిన నిర్మాతలు, దర్శకులు, కళాకారులకు తగిన గుర్తింపు దక్కుతోంది. ప్రేక్షకుల ఆదరణతోపాటు ప్రభుత్వం కూడా గుర్తించి పురస్కారాలతో ప్రోత్సహిస్తోంది. తాజాగా ప్రకటించిన గద్దర్ అవార్డులే ఇందుకు నిదర్శనం. ఈ గుర్తింపు, ప్రోత్సాహం ఇలాగే కొనసాగిస్తే.. తెలంగాణ నుంచి మరింత మంది పరిశ్రమకు వచ్చే అవకాశం ఉంటుంది.



నంది అవార్డుల స్థానంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గద్దర్ అవార్డులు ఈసారి అర్హులకు, సమర్థులైన వారికే దక్కాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో గత ప్రభుత్వాలు నంది అవార్డులు ప్రకటించిన ప్రతిసారీ ఏదో ఒక వివాదం చోటుచేసుకునేది. ఎవరో ఒకరు తమకు అన్యాయం జరిగిందని, రాజకీయంతోనో, పక్షపాతంతోనే అవార్డులు ఇచ్చారనే ఆరోపణలు వచ్చేవి. కానీ, ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పురస్కారాల విషయంలో మాత్రం అటువంటి వివాదాలేవీ లేవు. పైగా, స్థానికతకు పెద్దపీట వేస్తూ.. తెలంగాణ నేటివిటీతో రూపొందించిన సినిమాలకు, తెలంగాణ ప్రాంతానికి చెందిన దర్శకులు, కళాకారులకు పురస్కారాలు ప్రకటించారు. అదే సమయంలో తెలుగు చిత్ర పరిశ్రమలో ముఖ్యులు, సామర్థ్యం ఉన్నవారిని చిన్నచూపు చూడలేదు. ప్రాంతాలకు అతీతంగా.. ఇవి తెలుగు సినిమాలకు ఇస్తున్న పురస్కారాలుగానే భావించి విజేతలకు ఎంపిక చేశారు. చిరంజీవి, జయసుధ, కమల్ హాసన్ వంటి వారికి వివిధ కేటగిరీల్లో అవార్డులు ఇవ్వడం ఇందుకు ఉదాహరణ. తద్వారా తెలంగాణ ప్రభుత్వం చిత్ర పరిశ్రమను పరిశ్రమగానే చూస్తుందని, అందరికీ ప్రోత్సాహం ఇస్తుందని చెప్పకనే చెప్పింది. అయితే ఇందులోనూ ప్రభుత్వానికి సన్నిహితంగా ఉండే పెద్ద నటులు,

మిగతా 2లో



## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవేదన నన్ను కలచివేసింది: పవన్ కల్యాణ్

- డార్జిలింగ్ సంతాల్ సదస్సు నిర్వహణ తీరుపై పవన్ కల్యాణ్ స్పందన
- రాష్ట్రపతి ఆవేదన భరిత వ్యాఖ్యలు తనను బాధించాయన్న డిప్యూటీ సీఎం
- సొంత సదస్సుకే సంతాల్ ప్రజలు రాలేకపోవడం దురదృష్టకరం
- రాష్ట్రపతి పర్యటనను హుందాగా నిర్వహించడంలో అధికార యంత్రాంగం విఫలం

మిగతా 2లో




## 30 నెలల్లో ‘పాలమూరు’ పూర్తి

- మార్చి 2027 నాటికి కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ అందుబాటులోకి..
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులపై సమీక్షలో మంత్రి ఉత్తమ్

మిగతా 2లో

# తొమ్మిదో రోజుకు పశ్చిమాసియా యుద్ధం



- మౌలిక వ్యవస్థలపై భారీ దాడులు
- ఇరాన్ చమురు నిల్వ కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడి
- చమురు లీకేజీతో మంటల్లో చిక్కిన టెహ్రాన్ వీధులు
- ఇరాన్ అంతరిక్ష సంస్థ ప్రధాన కార్యాలయం ధ్వంసం
- బహ్రెయిన్ నీటి శుద్ధి కేంద్రంపై విరుచుకుపడిన ఇరాన్
- కువైట్ సిటీపై డ్రోన్ల వర్షం కురిపించిన ఇరాన్ సైన్యం




# 'త్రి'వర్ణ విజయం

అహ్మదాబాద్: సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టు టి20 వరల్డ్ కప్‌లో విజేతగా నిలిచింది. గతంలో 2007, 2024లో టైటిల్ సాధించిన టీమిండియా ఇప్పుడు మూడోసారి ట్రోఫీని అందుకోవడం విశేషం. ఆదివారం నరేంద్ర మోదీ స్టేడియంలో ఏకపక్షంగా జరిగిన ఫైనల్లో భారత్ 96 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను చిత్తు చేసింది. టాస్ గెలిచిన కివీస్ ఫీల్డింగ్ ఎంచుకోగా... ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది. సంజు సామ్సన్ (46 బంతుల్లో 89; 5 ఫోర్లు, 8 సిక్స్‌లు), ఇషాన్ కిషన్ (25 బంతుల్లో 54; 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), అభిషేక్ శర్మ (21 బంతుల్లో 52; 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ సెంచరీలతో రాణించారు. అనంతరం న్యూజిలాండ్ 19 ఓవర్లలో 159 పరుగులకే కుప్పకూలింది. టిమ్ సీఫెర్ట్ (26 బంతుల్లో 52; 2 ఫోర్లు, 5 సిక్స్‌లు), సాంట్నర్ (35 బంతుల్లో 43; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) మినహా అంతా విఫలమయ్యారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' జస్‌ప్రీత్ బుమ్రా (4/15), అక్షర్ పటేల్ (3/27) న్యూజిలాండ్‌ను దెబ్బ తీశారు. విజేతగా నిలిచిన భారత జట్టుకు రూ. 27 కోట్ల 48 లక్షల ప్రైజ్‌మనీ దక్కింది. ధనాధన్ దూకుడు... తొలి ఓవర్లో 7 పరుగులు, రెండో ఓవర్లో 5 పరుగులు... ఇంత వరకు భారత్ కాస్త జాగ్రత్త పడింది. డఫీ వేసిన మూడో ఓవర్‌తో మొదలైన బ్యాటింగ్ విధ్వంసం చివరి ఓవర్ వరకు సాగింది. టాప్--3 బ్యాటర్లంతా ఒకరితో మరొకరు పోటీ పడి కివీస్ పనిపట్టారు. ఫెర్గూసన్ ఓవర్లో అభిషేక్, సామ్సన్ కలిసి 2 ఫోర్లు, 2 సిక్స్‌లు కొట్టడంతో 24 పరుగులు వచ్చాయి. హెన్రీ ఓవర్లో ఇద్దరూ చెరో సిక్సర్ బాదగా, డఫీ ఓవర్లో అభిషేక్ 3 ఫోర్లు, సిక్స్ కొట్టడంతో పవర్‌ప్లే ముగిసేసరికి స్కోరు 92 పరుగులకు చేరింది. 18 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న వెంటనే అభిషేక్ వెనుదిరిగినా, కిషన్ వచ్చి అదే జోరును కొనసాగించాడు. 33 బంతుల్లో సామ్సన్ హాఫ్ సెంచరీని అందుకున్నాడు. ఆ తర్వాత ఫెర్గూసన్ ఓవర్లో సామ్సన్ వరుసగా 2 సిక్స్‌లు బాదగా, కిషన్ మరో సిక్స్ కొట్టాడు. రచిన్ వేసిన 14వ ఓవర్లోనైతే సామ్సన్ వరుసగా 6, 6, 6తో చెలరేగిపోగా, కిషన్ కూడా 23 బంతుల్లోనే అర్ధ సెంచరీని చేరుకున్నాడు.




అయితే ఎట్టకేలకు తర్వాతి 16--19 వరకు నాలుగు ఓవర్ల పాటు భారత్‌ను కట్టడి చేయడంలో కివీస్ సఫలమైంది. నీషమ్ వేసిన ఒకే ఓవర్లో సామ్సన్, కిషన్, సూర్యకుమార్ (0) అవుట్ కాగా... పాండ్యా (18)ను హెన్రీ అవుట్ చేశాడు. ఈ నాలుగు ఓవర్లలో కలిపి 28 పరుగులే వచ్చాయి. అయితే నీషమ్ వేసిన చివరి ఓవర్లో దూబే (8 బంతుల్లో 26 నాటౌట్; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) చెలరేగిపోయాడు. దాంతో స్కోరు 250 దాటింది.

**సీఫెర్ట్ మినహా...**

తమ జట్టుకు శుభారంభం అందించడంలో కివీస్ ఓపెనర్లు విఫలమయ్యారు. పాండ్యా ఓవర్లో 2 సిక్స్‌లు, 2 ఫోర్లు బాది సీఫెర్ట్ జోరు ప్రదర్శించినా... మరోవైపు జట్టు వరుసగా వికెట్లు కోల్పోయింది. 4 బంతుల వ్యవధిలో అలెన్ (9), రచిన్(1) అవుట్ కాగా, ఫిలిప్స్‌ను (5) అక్షర్ బౌల్డ్ చేశాడు. పవర్‌ప్లేలో జట్టు 52 పరుగులు చేయగలిగింది. వరుణ్ ఓవర్లో 2 సిక్స్‌లతో 23 బంతుల్లో సీఫెర్ట్ హాఫ్ సెంచరీ పూర్తయింది. అయితే నాలుగు బంతుల వ్యవధిలో చాప్‌మన్ (3), సీఫెర్ట్‌లు వెనుదిరగడంతో సగం టీమ్ పెవిలియన్ చేరింది. మిచెల్ (17), సాంట్నర్ కొద్దిసేపు పోరాడగలిగారు. అయితే బుమ్రా అద్భుత బంతితో సాంట్నర్‌ను అవుట్ చేయడంతో కివీస్ ఓటమి లాంఛనమే అయింది.



# అతివలకే అందలం

మహిళ కేంద్రంగా పథకాలు..: 'ఉక్కు మహిళ సోనియాగాంధీ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. మహిళలకు సరైన గుర్తింపు ఇవ్వాలని ప్రజాప్రభుత్వం నిర్ణయించింది. అందుకే మహిళ కేంద్రంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నాం. మహిళా సంఘాలు కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా వెయ్యి బస్సులకు యజమానులను చేశాం. వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తి ప్లాంట్లకు సైతం యజమానులుగా నిలబెట్టాం. ఎస్‌హెచ్‌జీలు ఉత్పత్తి చేసే వస్తువుల విక్రయం కోసం అమెజాన్‌తో అవగాహన కుదుర్చుకున్నాం. లోకల్ టాలెంట్‌ను గ్లోబల్ టాలెంట్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాం'అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. 'దేశంలో ఇంకా మహిళలు, పురుషులు, కులాలు అంటూ ఎన్నో రకాలుగా వివక్ష కనిపిస్తూనే ఉంది. అభివృద్ధి చెందిన అమెరికాలోనూ వివక్ష ఉన్నప్పటికీ అక్కడ కష్టపడే వారికి గుర్తింపు ఉంది. మన దేశంలోనూ కష్టపడే వారికి గుర్తింపు ఇవ్వాలి.. అవకాశాలు కల్పించాలి. నా ప్రయాణంలో అనేక మంది జర్నలిస్టులు, మహిళా జర్నలిస్టులు నా శ్రేయోభిలాషులుగా ఉన్నారు'అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 2047 నాటికి ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దాలనే లక్ష్యంలో భాగంగా మూసీని ప్రక్షాళన చేయాలనుకుంటున్నాం. కానీ కొందరు ఈ ప్రభుత్వాన్ని ఏమీ చేయనివ్వకుండా అడ్డుపడుతున్నారు. అహ్మదాబాద్‌లో సబర్మతి రివర్‌ఫ్రంట్, ఢిల్లీలో యమునా రివర్ ఫ్రంట్, యూపీలో గంగా రివర్ ఫ్రంట్ నిర్మించిన వారు హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌ను మాత్రం వద్దంటున్నారు. ఈసా నది ఒడ్డున 2004లో 9 మీటర్ల బఫర్ జోన్‌లో అపార్ట్‌మెంట్ కట్టారు. నదులకు 50 మీటర్ల బఫర్ జోన్ ఏర్పాటు చేస్తూ తర్వాత నిర్ణయం తీసుకున్నారు. 50 మీటర్ల లోపల కట్టడాలపై నిషేధం ఉంది. 50 శాతం బఫర్ జోన్ ఉంది. అందుకే ఆ అపార్ట్‌మెంట్ నివాసితులను పిలిచి మాట్లాడాం. వాళ్లకు ఏడెకరాల భూమి ఇచ్చి అందులో అపార్ట్‌మెంట్ కట్టుకోవడానికి కావాల్సిన డబ్బు డిపాజిట్ చేస్తామని చెప్పాం. కానీ రాజకీయ జోక్యం పెరిగింది. ప్రతి పార్టీ అక్కడికి వెళ్లి సానుభూతి చూపిస్తోంది. సానుభూతితో సమస్య పరిష్కారం కాదు. 50 మీటర్ల బఫర్‌జోన్‌లో ఉన్న అన్ని కట్టడాలకు విలువ సున్నాయే. ప్రత్యామ్నాయం చూపించాలని మేం ప్రయత్నిస్తుంటే రాజకీయ పార్టీలు గగ్గోలు పెడుతున్నాయి. బఫర్ జోన్‌లో ఉన్న వారికి జరిగే నష్టంపై చర్చిస్తే బాగుంటుంది. నగరాన్ని కాపాడుకోవడానికి, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడానికి, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక కావడానికి అందరి సహకారం కావాలి. గాంధీ విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు రూ. 200 కోట్లు ఖర్చు చేస్తే తప్పేంటి? ఈ నెల 13న మూసీ రివర్ ఫ్రంట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వబోతున్నాం'అని సీఎం వివరించారు.

**త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై శుభవార్త**

'జర్నలిస్టుల మధ్య ఎలాంటి తేడా లేదు. డెస్కు జర్నలిస్టులు, బ్యూరో జర్నలిస్టులు అని వేరుగా చూడం. అందరూ సమానమే. ప్రైవేటు కార్యాలయాల్లో మహిళల సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. ఇటీవలే ఈ అంశంపై చర్చ చేశాం. త్వరలో నిర్ణయం తీసుకుంటాం. సోషల్ మీడియాలో తప్పుడు కథనాలపై ఫిర్యాదులకు ఒక వేదిక ఏర్పాటు చేస్తాం. నిజమైన జర్నలిస్టులెవరో, జర్నలిస్టు ముసుగులో వ్యాపారాలు చేస్తున్నవారెవరో తేడా తెలియాలి. అందుకోసం ప్రత్యేకంగా చట్టంపై అసెంబ్లీలో చర్చిస్తాం. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల అంశం సుదీర్ఘకాలంగా ఉంది. చట్టం వల్ల ఇబ్బంది లేకుండా ఇళ్ల స్థలాలపై నిర్ణయం తీసుకుంటాం. అతిత్వరలోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి మంచి వార్త చెబుతా.

## మహిళాభివృద్ధి కోసం 'స్వయం' బ్రాండ్...

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. సభకు భారీగా తరలివచ్చిన మహిళలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. తాను, ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ముగ్గురం కలిసి మహిళల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. సృష్టికి మూలం మహిళ అని, ప్రేమ, త్యాగం, కష్టానికి వారు ప్రతిరూపమని కొనియాడారు. తెలుగింటి ఆడబిడ్డలకు, దేశంలోని మహిళలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.సీఎంగానే కాకుండా ఒక అన్నగా, తండ్రిగా ఆడబిడ్డలను ప్రోత్సహించి ఉన్నత స్థానాలకు తీసుకురావడానికి తన సర్వశక్తులూ ఒడ్డుతానని చంద్రబాబు హామీ ఇచ్చారు. 2019-24 మధ్య కాలంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని, దానివల్ల తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు తాను, మోదీ, పవన్ కల్యాణ్ కలిసి పేదలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, డ్వాక్రా, మెప్మా సంఘాలకు పూర్వ వైభవం తీసుకురావడమే తమ ఆలోచన అని పునరుద్ఘాటించారు. మహిళలకు న్యాయం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన అన్నారు. "మా ఆడబిడ్డలు తయారుచేసే వస్తువులకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో 'స్వయం' బ్రాండ్‌ను ప్రారంభించాం. ఈ బ్రాండ్‌కు నేనే బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటాను. నాణ్యత, ప్యాకేజింగ్, టెక్నాలజీ వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 84 లక్షల మందికి పైగా డ్వాక్రా సభ్యులున్నారు. వారందరినీ ఆర్థికంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే మా సంకల్పం" అని వివరించారు. ఇప్పటికే లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలు ఉన్నారని, రాబోయే ఏడాదిలో మరో 5 లక్షల మందిని చేర్చి మొత్తం 6 లక్షల మందితో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. మహిళలు తయారు చేసే వస్తువులను వారే వినియోగించుకుంటే దాదాపు మూడున్నర కోట్ల మంది వినియోగదారులు ఏర్పడతారని, ఇది మార్కెటింగ్‌కు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు మహిళా ప్రముఖులను ప్రశంసించారు. దేశానికి రాష్ట్రపతిగా గిరిజన మహిళ ద్రౌపది ముర్ము, ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ సమర్థవంతంగా పనిచేస్తున్నారని అన్నారు. వచ్చిన ఆదాయాన్ని సమర్థంగా వినియోగించి కుటుంబాన్ని నడిపే మహిళలే నిజమైన ఆర్థిక మంత్రులని చంద్రబాబు అభివర్ణించారు. త్వరలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు కూడా ప్రధాన న్యాయమూర్తిగా ఒక మహిళ రాబోతున్నారని తెలపడం సంతోషంగా ఉందన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌ను గుర్తుచేసుకుంటూ, ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి చట్టం చేసిన ఘనత ఆయనదేనని చంద్రబాబు అన్నారు.

# తెలంగాణ సినిమాకు పెద్దపీట

నిర్మాతలకు మాత్రమే అవార్డులు ప్రకటించారన్న అభిప్రాయాలు లోలోపల ఉన్నా.. గత ఏడాది విడుదలైన సినిమాలే పురస్కారాలకు ప్రాతిపదిక అన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తుచేస్తోంది. ఈ క్రమంలో తమ సన్నిహితులకు అవార్డు ఇవ్వాల్సి వచ్చినా.. విమర్శలను పట్టించుకోకుండా ఇవ్వడమే సరైందని చెప్పింది. అంతిమంగా హైదరాబాద్ లో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అందించాల్సిన ప్రోత్సాహంలో ఎటువంటి లోటు ఉండదని చాటినట్లయింది. అంతేకాదు.. అవార్డుల ఎంపిక చేపట్టిన జ్యూరీ సభ్యులను ప్రాంతాలకు అతీతంగా నియమించడం కూడా ప్రభుత్వ వైఖరికి అద్దం పట్టింది.

**తెలంగాణ నేటివిటీకి గుర్తింపు..**

గద్దర్ అవార్డులు-2025లో అత్యధిక పురస్కారాలు తెలంగాణ నేపథ్యంతో కూడిన సినిమాలకే దక్కాయి. ఉత్తమ చిత్రంగా ఎంపికైన 'రాజు వెడ్స్ రాంబాయి' సినిమా పూర్తిగా తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన చిన్న సినిమా. తెలంగాణకే చెందిన కొత్త దర్శకుడు, కొత్త నటులు, ఇతర టెక్నీషియన్లు కలిసి పూర్తిగా తెలంగాణ ప్రాంతంలోనే ఈ సినిమాను రూపొందించారు. స్వచ్ఛమైన ప్రేమకథను అందంగా తీర్చిదిద్దిన దర్శకుడు, తెలంగాణ మట్టివాసనను గుబాళింపజేసిన సాయిలు కంపాటిని ఉత్తమ దర్శకుడు అవార్డు వరించింది. ఇది తెలంగాణకు చెందిన ప్రతి సినిమా ప్రేమికుడికీ సంతోషాన్నిస్తోంది. అంతేకాకుండా.. ఆ సినిమాలో నటించిన చైతూ జొన్నలగడ్డకు జ్యూరీ ఉత్తమ నటుడి అవార్డును ప్రకటించారు. ఇక రాంబాయి వద్ద రాజు తన ప్రేమను వ్యక్తం చేసిన 'రాంబాయీ.. నీ మీద నాకు మనసాయెనే.. ' అన్న గీతాన్ని హృద్యంగా ఆలపించిన అనురాగ్ కులకర్ణికి ఉత్తమ నేపథ్య గాయకుడు అవార్డును ప్రకటించారు. అయితే ఈ గీతాన్ని ఇంత గొప్పగా రాసిన రచయిత మిట్టపల్లి సురేందర్ కు అవార్డు రాకపోవడం మాత్రం కొంత వెలితిగా కనిపిస్తోంది. ఇదిలా ఉంటే.. నిజాంపై పోరు సల్పిన బైరాన్ పల్లి గ్రామ నేపథ్యంతో తెరకెక్కిన 'చాంపియన్' సినిమాకు కూడా ఐదు అవార్డులు రావడం తెలంగాణ స్థానికతకు పెద్దపీట వేసిన విషయాన్ని చాటింది. ఉత్తమ ద్వితీయ చిత్రంగా ఎంపికైన 'దండోరా' సినిమా కూడా తెలంగాణ నేటివిటీతో రూపుదిద్దుకున్నదే. ఈ సినిమాలో నటనకుగాను శివాజీకి ఉత్తమ సహాయ నటుడు అవార్డు దక్కింది. మొత్తంగా ఈ సినిమా మూడు అవార్డులు దక్కించుకుంది.

**పెద్దలకు సముచిత గౌరవం..**

గద్దర్ అవార్డుల్లో తెలంగాణ వారిని ప్రోత్సహిస్తూనే చిత్రపరిశ్రమలోని పెద్దలను అవార్డుల కమిటీ సముచితంగా గౌరవించింది. సీనియర్ నటుడు, నటీనటులంతా స్ఫూర్తిదాయకంగా భావించే మెగాస్టార్ చిరంజీవికి ప్రతిష్ఠాత్మక ఎన్టీఆర్ జాతీయ అవార్డును ప్రకటించారు. మరో దిగ్గజ నటుడు అక్కినేని నాగేశ్వరరావు పేరుత నెలకొల్పిన అవార్డును సీనియర్ నటి జయసుధకు ఇచ్చారు. అంతేకాకుండా తెలంగాణకు చెందిన తొలితరం నటుడు పైడి జయరాజ్ అవార్డును విశ్వనటుడు కమల్ హాసన్ కు ఇచ్చారు. దిగ్గజ కవి డాక్టర్ సి.నారాయణ రెడ్డి పేరిట నెలకొల్పిన ప్రత్యేక అవార్డును తెలంగాణ కవి సుద్దాల అశోక్ తేజకు ప్రకటించారు. తెలంగాణ నటుడు టీఎల్ కాంతారావు పేరుతో ప్రవేశపెట్టిన అవార్డును విప్లవ నటుడు ఆర్.నారాయణమూర్తికి ఇచ్చారు.

## తొమ్మిదో రోజుకు పశ్చిమాసియా యుద్ధం

టెహ్రాన్/దుబాయ్: పశ్చిమాసియా యుద్ధం నానాటికీ తీవ్రమవుతోంది. ఇరాన్, అమెరికా--ఇజ్రాయెల్ పోరాటం ఆదివారం తొమ్మిదో రోజుకు చేరింది. ఇరాక్ రాజధాని టెహ్రాన్‌తో పాటు అల్‌బోర్జ్‌లోని చమురు లక్ష్యాలపై ఇజ్రాయెల్ దాడికి దిగింది. నాలుగు చమురు నిల్వ కేంద్రాలతో పాటు ఉత్పత్తి, బదిలీ కేంద్రంపైనా వైమానిక దాడులు చేసింది. ఈ ఘటనలో నలుగురు ట్యాంకర్ డ్రైవర్లు మరణించారు. టెహ్రాన్ వీధుల్లో చమురు ఏరులై ప్రవహించింది. చమురుకు మంటలంటుకొని అగ్ని?నధారలను తలపించాయి. యాజ్ద్, టెహ్రాన్, ఇస్ఫహాన్ నగరాలపైనా ఇజ్రాయెల్ విరుచుకుపడింది. భారీగా క్షిపణులు ప్రయోగించింది. ఇస్ఫహాన్‌లో వర్క్‌షాపులను, హార్స్‌రైడింగ్ క్లబ్‌ను బాంబులు ధ్వంసం చేశాయి. ఈ దాడుల్లో 11 మంది మృతిచెందారు. ఇస్ఫహాన్ ఎయిర్‌పోర్టులో ఇరాన్‌కు చెందిన ఎఫ్--14 విమానాలు, గగనతల రక్షణ వ్యవస్థను తుత్తునియలు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. టెహ్రాన్‌లో ఇరాన్ అంతరిక్ష సంస్థ ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేశామని పేర్కొంది. ఈ కార్యాలయాన్ని ఉగ్ర కార్యకలాపాలతో పాటు ఇజ్రాయెల్‌పై నిఘా కోసం ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) వాడుకుంటోందని ఆరోపించింది. ఐఆర్‌జీసీ ఇంటర్నల్ సెక్యూరిటీ కమాండ్ సెంటర్, 50 ఆయుధ బంకర్లు, గ్రౌండ్ ఫోర్స్ కాంపౌండ్‌ను నామరూపాల్లేకుండా చేసినట్లు వెల్లడించింది. ఇరాన్ దాడుల్లో ఒక భారతీయుడు, మరొక బంగ్లావాసి మరణించినట్టు సౌదీ అరేబియా ప్రకటించింది. 12 మంది బంగ్లాదేశీలు గాయపడ్డట్టు వెల్లడించింది.

# 30 నెలల్లో 'పాలమూరు' పూర్తి

హైదరాబాద్: పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని వచ్చే 30 నెలల్లో పూర్తి చేసి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. మార్చి 2027 నాటికి కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌తో సహా దక్షిణ తెలంగాణ ప్రాంతానికి సాగునీరు అందించే ప్రాజెక్టులకు అవసరమైన నిధులు, వనరులను కల్పించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కల్వకుర్తికి రూ.909 కోట్లు, నెట్టెంపాడుకు రూ.252 కోట్లు, బీమాకు రూ.200 కోట్లు, కోయిల్‌సాగర్‌కు రూ.185 కోట్లు కలిపి మొత్తం రూ.1546 కోట్లు కేటాయించనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగిరం చేయడంలో భాగంగా భూసేకరణ కోసం రూ.5వేల కోట్లను కేటాయిస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై ఆదివారం ఆయన జలసౌధలో సమీక్షించారు. గత బీఆర్ఎస్ పాలనలో ఈ ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవేదన నన్ను కలచివేసింది: పవన్ కల్యాణ్

పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో జరిగిన 'అంతర్జాతీయ సంతాల్ సదస్సు' నిర్వహణ తీరు, అక్కడ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎదురైన పరిణామాలపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ద్రౌపది ముర్ము, అక్కడి పరిస్థితులపై చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధాకరమని, అవి తనను తీవ్ర ఆందోళనకు గురిచేశాయని పవన్ పేర్కొన్నారు.సంతాల్ సామాజిక వర్గం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా ఒక సదస్సును నిర్వహించినప్పుడు, అందులో ఆ వర్గానికి దక్కాల్సిన గౌరవం, ప్రాధాన్యత కచ్చితంగా ఉండాలని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. ఎవరి కోసమైతే ఈ సదస్సును ప్రత్యేకంగా ఏర్పాటు చేశారో, ఆ సంతాల్ కమ్యూనిటీకి చెందిన సభ్యులే ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఇబ్బందులు పడే పరిస్థితి తలెత్తడం అత్యంత విచారకరమని ఆయన అన్నారు. ఇలాంటి సాంస్కృతిక సమావేశాలు అందరినీ కలుపుకుపోయేలా, సున్నితత్వంతో కూడిన పరిపాలనా ప్రణాళికతో జరగాలని హితవు పలికారు.ముఖ్యంగా భారత రాష్ట్రపతి పదవి అనేది దేశంలోనే అత్యున్నత రాజ్యాంగ పదవి అని, ఆ పదవికి, ఆ వ్యవస్థకు ఎల్లప్పుడూ అత్యున్నత గౌరవం దక్కాలని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. రాష్ట్రపతి పర్యటన అంటే ఎంతో హుందాగా, పకడ్బందీగా జరగాలని, అది ఆయా రాష్ట్రాల అధికార యంత్రాంగం బాధ్యత అని స్పష్టం చేశారు. రాష్ట్రపతి పర్యటనలో ప్రొటోకాల్, మర్యాదలకు భంగం వాటిల్లడం సరికాదన్నారు.భారతదేశ అస్తిత్వంలో, మన దేశ ఖ్యాతిలో గిరిజన సమాజాలు అంతర్భాగమని పవన్ కల్యాణ్ కొనియాడారు.

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 9-3-2026


# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

## ముఖ్యఅతిథిగా పునుకొల్లు నీరజ





**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** మహిళల పట్ల వివక్షత వద్దు మహిళలు అని రంగాల్లో అభివృద్ధి సాధించాలి అంటే పురుషుల సహకారం ఎంతో అవసరమని సమాన అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ అన్నారు. స్థానిక పెన్షనర్స్ భవన్లో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ దుర్గా దేవి అధ్యక్షతన జరిగిన మహిళా సదస్సులో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తాను నగర మేయర్ గా ఈ స్థానంలో ఉన్నాను అంటే తన భర్త సహకారమే అని స్త్రీలందరూ విజయం సాధించాలి అంటే పురుష సహకారం ఉండాలని సమాన అవకాశాల ద్వారా అన్ని సాధ్యమవుతాయని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సులో ఆమె అన్నారు. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శోభా దేవి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల అన్ని జాగ్రత్తలు తీసుకుంటే కుటుంబం బాగుంటుందని తద్వారా సమాజం బాగుంటుందని నేడు సమాజంలో జరుగుతున్న మూఢనమ్మకాలు అనేక రకాల రుగ్మతలకు వ్యతిరేకంగా చైతన్యవంతమైన పాత్రను నిర్వహించాలని మహిళలకు పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా లోని వివిధ మండలాల నుండి వచ్చేసిన సీనియర్ పెన్షనర్ను ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా కమిటీ బాధ్యతలు అందరూ కలిసి నగర మేయర్ ను మరియు డాక్టర్ శోభా దేవిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య టి వేణు రాష్ట్ర కార్యదర్శి డి వెంకటేశ్వర్లు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సుగుణ రాజేంద్రన్ తోపాటు జిల్లా నాయకులు ఆర్ వెంకట్ నారాయణ ఎస్ పూర్ణచందర్రావు సాంబశివరావు జనార్ధన్ కాజా మైనుద్దీన్ పి జానయ్య బి ఉపేందర్ రావ్ సి బాబురావు తోపాటు జిల్లాలోని 14 యూనిట్ల బాధ్యులు పాల్గొన్నారు.

### నూతన మహిళా భవన్ ను ప్రారంభించిన

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ మార్చ్ 8 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** హయత్ నగర్ డివిజన్లోని శారదానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నందు నూతనంగా నిర్మించిన మహిళా భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం మరియు అదే ఆవరణలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ

## మాజీ సర్పంచ్ ఆధ్వర్యములో మహిళ దినోత్సవ వేడుకలు

### సర్పంచ్ ని, మహిళ వార్డ్ సభ్యులను సన్మానించారు

**సంస్థాన్ నారాయణపురం మార్చ్ 08 (క్రైమ్ మిర్రర్):**



మహిళలతోనే సమాజ అభివృద్ధి అని మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ అన్నారు.. నారాయణపురం గ్రామ మాజీ సర్పంచ్ నరసింహ ఆధ్వర్యములో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు.. గ్రామ సర్పంచ్ ని,మహిళ వార్డు సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు..కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ మహిళలే సమాజ అభివృద్ధిలో కీలకం అన్నారు... మొట్టమొదటి సారిగా గ్రామ పంచాయితీ ఆవరణలో మహిళా దినోత్సవం కార్యక్రమం జరుపుకోవడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలక్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్తిపెల్లి యాదయ్య, వార్డు సభ్యులు పందుల యాదగిరి గౌడ్, పట్నం బాలకృష్ణ గౌడ్, చింతల శైలజ సత్యనారాయణ, మహమ్మద్ హలీమా యూసఫ్ ఖాన్, సింగపంగా ప్రశాంతి రమేష్, నీళ్ల అనిత శంకర్, చిలువేరు అంజయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు, రాచకొండ రమేష్, రహీం, బద్దుల మురళి యాదవ్, మారగోని శంకర్, ఈసం శివకుమార్, ఎండి హర్షద్ తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్,రోడ్డు భద్రతపై వినూత్న అవగాహన




**చౌటుప్పల్,మార్చి 08, క్రైమ్ మిర్రర్:** కుర్రో కుర్రో అంటూ కొయ్యదొర వేషధారణలో డ్రగ్స్,గంజాయి, రోడ్డు భద్రతపై వినూత్నంగా అవగాహన కార్యక్రమ ఒను తెలుగు అధ్యాపకుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ ఆదివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో కుర్రో కుర్రో బెజవాడ కనకదుర్గమ్మ పలుకు, సమ్మక్క సారక్క పలుకు, శ్రీశైలం మల్లన్న పలుకు కొరివి వీరన్న పలుకు, జరిగింది చెప్తాను జరగబోయేది చెప్తాను జరుగుతున్నది చెప్తాను , కుర్రు, కొండ దేవత కుర్రు రామన్న లచ్చుమన్న సల్లంగా సూత్తూరు అంటూ సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం జడ్.పి.హెచ్.ఎస్ గోరంట్ల పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో ఆదివారం జరిగే వారసంత సందర్భంగా కుర్రో కుర్రో అంటూ కొయ్య దొర వేషధారణలో గంజాయి, మాదకద్రవ్యాలు,మత్తు పదార్థాలు, రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాలు, గంజాయి సేవించడం వల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయని, యువత వాటికి దూరంగా ఉండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా కష్టపడి లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రులకు, గురువులకు,సమాజానికి మంచి పేరు తీసుకురా వాలని కోరారు. నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు భక్తులకు పంచుతూ ఫ్లెక్సీలు మైక్ సెట్ ద్వారా డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు రోడ్డు భద్రతపైఅవగాహన కల్పించారు.అదేవిధంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రతి ఒక్కరూ క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలని కోరారు. అలాగే మరుగున పడుతున్న జానపద కళలను కూడా కాపాడడం తన వంతు కర్తవ్యంగా భావిస్తున్నానని, తల్లిదండ్రులు తమ పిల్లలు పెడదారి అలవాటు పడకుండా ఒక కంట కనిపెడుతూ ఉండాలని తెలిపారు.

## తెలంగాణ గురుకుల పాఠశాల సర్వేలులో ఎం.జి.రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ స్కాలర్ షిప్ మహోత్సవం



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 08(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ గురుకుల పాఠశాల, దివంగత మాదిరెడ్డి గణపతి రెడ్డి ఆశయాలను నిజం చేస్తూ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు అండగా నిలవడమే లక్ష్యంగా ఎం.జి. రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ పంపిణీ కార్యక్రమం, యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం, సర్వేలు గ్రామంలో గురుకుల పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాదిరెడ్డి సుమనా రెడ్డి మాట్లాడుతూ “నా భర్త గణపతి రెడ్డి ఈ పాఠశాల నుండే చదువుకుని గొప్ప స్థాయికి ఎదిగారు. ‘విద్యే పేదరికాన్ని జయించే ఆయుధం’ అని ఆయన బలంగా నమ్మేవారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ విద్యార్థి చదువు ఆగిపోకూడదనే ఉద్దేశంతోనే ఈ స్కాలర్షిప్లను అందజేస్తున్నాం” అని భావోద్వేగంతో పేర్కొన్నారు. విజేతల వివరాలు నగదు పురస్కారాలు అత్యంత పారదర్శకంగా నిర్వహించిన రాత పరీక్ష,విద్యా ప్రతిభ ఆధారంగా విజేతలను ఎంపిక చేశారు.వీరితో పాటు ప్రతిభ కనబరిచిన మరో 9 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతిగా ఒక్కొక్కరికి ?1,000/- చొప్పున అందజేసి సత్కరించారు. పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మాధవ రెడ్డి (అమెరికా), మురళీధర్ (కెనడా), రాధిక చొరవతో ఏర్పాటు చేసిన ఈ సభలో పలువురు పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ట్రస్ట్, అలుమ్ని బృందం: ఎన్. పురుషోత్తం రెడ్డి అలుమ్ని ట్రెజరర్, బద్రి, ఎం. ప్రవీణ్. పాఠశాల ఉపాధ్యాయ బృందం కె. కవిత, ఎ. అశోక్ డిప్యూటీ వార్డెన్, బి. సైదులు,

యు.కె. మానస ఆర్ట్స్ టీచర్,ముగింపు ట్రస్ట్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమంలో సర్వేల్, విద్యార్థులకు ఎంతో స్ఫూర్తినిచ్చింది. భవిష్యత్తులో మరిన్ని విద్యా, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ట్రస్ట్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. విద్య ద్వారా సాధికారత సాధ్యమని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది.



**ర్యాంక్ విద్యార్థి పేరు పురస్కారం**

- ప్రథమ బహుమతి బి. హరిప్రసాద్ 25,000/-
- ద్వితీయ బహుమతి మూడవత్ తరుణ్ 15,000/-
- తృతీయ బహుమతి ఎన్. దిలీప్ కుమార్ 10,000/- అందజేశారు.



## సమాజ అభివృద్ధిలో మహిళలు భాగస్వాములు అవ్వాలి : అనిల్ కుమార్ యాదవ్

**బాలపూర్ (క్రైమ్ మిర్రర్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాని పురస్కరించుకొని జిహెచ్ఎంసి 60వ డివిజన్ మీర్ పేట్ లోని మున్నూరు కాపు మహిళ పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ హాజరై ఉత్తమ మహిళా బహుమతి అందజేసి నూతనంగా ఎన్నుకోబడిన మున్నూరు కాపు మహిళా కార్యవర్గ మహిళలను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనిల్ యాదవ్ మాట్లాడుతూ మహిళలు ప్రపంచంలో ఉన్నత స్థానాలకు ఎదిగినప్పుడే ప్రపంచంలో మహిళలకు సముచిత స్థానం దక్కుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ అబ్బనమోని గోపి యాదవ్, మహిళా సంఘం అధ్యక్షులు నాయిని స్వప్న, ఉపాధ్యక్షులు మామిడి సుభద్ర, ప్రధాన కార్యదర్శి విరమల్ల కోమలత, మామిడి రమ్య, సిరికొండ భార్గవి, కుల్లా ప్రమీల, మున్నూర్ కాపు సంఘం ఉపాధ్యక్షులు ప్రమోద్ పటేల్, భీమరాజు బిక్షపతి, ముక్కాముల లక్ష్మణ్ యాదవ్, బక్కతట్ల కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

### లతా నవోదయ అండ్ సైనిక్ పాఠశాలలో

## ఘనంగా అన్యువల్ డే వేడుకలు



**మందమర్రి టౌన్ మార్చ్ 8 క్రైమ్ మిర్రర్:** మందమర్రి పట్టణంలోని లతా ఇన్స్టిట్యూట్ ఆఫ్ నవోదయ అండ్ సైనిక్ లయన్స్ పాఠశాల యందు అన్యువల్ డే ఉమెన్స్ డే వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి రాథోడ్ రమేష్, డాక్టర్ కవితా జాయ్, ఫిజికల్ లైఫ్ కోచ్ అజయ్ హాజరైనరని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థు ఆటపాటలతో అలరించారని అన్నారు. రాష్ట్రీయ మిలిటరీ స్కూల్లో నీరటి గౌరవ్ ఆల్ ఇండియా ర్యాంక్ సాధించారని తెలిపారు. ఆల్ ఇండియా 16వ ర్యాంకు సాధించిన గౌరవ్ నీ ఎంఈఓ వారి చేతుల మీదుగా బహుమానం ప్రధానం చేశారు. అలాగే 2025 26 సైనిక్ పరీక్షలందు 35 మందికి గాను 22 మంది విద్యార్థులు 200 పైగా మార్కులు సాధించి విజయం సాధించారని ప్రధానోపాధ్యాయురాలు లతా తెలిపారు. విద్యార్థులు పాఠశాల యాజమాన్యం నిర్వహించిన ప్రోగ్రామ్స్ అందరినీ ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. డాక్టర్ కవిత జె మహిళల దినోత్సవ సందర్భంగా ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను మహిళలకు వివరించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు తెలిపారు.

## 3వ వార్డులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**చౌటుప్పల్,మార్చి 8, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ 3వ వార్డులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సమాజ నిర్మాణంలో స్ఫూర్తిదాయక పాత్ర పోషిస్తున్న మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ 3వ వార్డు కౌన్సిలర్ కార్యాలయం వద్ద కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బందికి,మున్సిపల్ సిబ్బందికి, అంగన్ వాడి సిబ్బందికి, గ్రామ మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... నేటి సమాజంలో మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని, అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ఎంతోమంది మహిళలు అన్ని రంగాలలో రాణించి విజయం సాధించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు అధ్యక్షులు ఎర్రగోని లింగస్వామి యాదవ్, మాజీ కౌన్సిలర్ బండమీది మల్లేష్, మాజీ సర్పంచ్ ఊదరి నర్సింహా, పర్నే శివా రెడ్డి, మాందోరి సురేష్, బండమీది వెంకటేష్, తోర్పునూరి శ్రీకాంత్, బాతరాజు యాదయ్య, బోసి శంకర్, ఎర్రగోని నవీన్ యాదవ్, బాతరాజు అంజయ్య, ముత్యాల మహేష్, బాతరాజు శివ,ఎస్.కె అక్బర్, తిరుపాల శ్రీకాంత్, కొమ్ము ప్రేమెందర్ తదితరులు పాల్గొన్నారు.



# బస్తీల్లో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన బీసీ రాజ్యాధికార సమితి మహిళా నాయకురాళ్లు..

- చట్టసభల్లోకి బీసీ మహిళలు ప్రవేశించొద్దా ?
- మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా లేకపోవడం ఏ విధంగా సమంజసం?
- బీసీ మహిళలు ఉద్యమిస్తేనే దేశంలో సమానత్వం సాధ్యం..
- మహిళల సమానత్వ పోరాటం తెలంగాణ నుండే మొదలు పెడతాం..
- పోశాల సరస్వతి, ముఖ్య కార్యదర్శి- బీసీ రాజ్యాధికార సమితి

**హైదరాబాద్, మార్చి 8: క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద బీసీ రాజ్యాధికార సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సీనియర్ సిటిజన్ విభాగం అధ్యక్షురాలు కొత్తూరి శారద నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్తీకి చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాజంలో వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న మహిళలను, ముఖ్యంగా పారిశుధ్య సేవల రంగంలో కష్టపడి పనిచేస్తున్న మహిళలను మహిళా నాయకులు శాలువాలతో సత్కరించి వారి సేవలను ప్రశంసించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన బీసీ రాజ్యాధికార సమితి ముఖ్య కార్యదర్శి పోశాల సరస్వతి.., మహిళల పాత్ర సమాజ నిర్మాణంలో ఎంతో కీలకమని పేర్కొన్నారు. “మహిళా శక్తియె సమాజ శక్తి” అని పేర్కొంటూ, మహిళల ఐక్యతే సమ సమాజ నిర్మాణానికి మార్గమని అన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు, ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. రాబోయే మహిళా రాజకీయ రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా లేకపోవడం తీవ్ర విచారకరమన్నారు..ముఖ్యంగా రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలని, మహిళలు పెద్ద ఎత్తున చట్టసభల్లోకి ప్రవేశించి తమ హక్కులను రక్షించే చట్టాలను తామే రూపొందించుకునే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.అలాగే మహిళలు



విద్య, ఉపాధి మరియు ఆర్థిక స్వావలంబన ద్వారా మరింత శక్తివంతంగా ఎదగాలని పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి తమ హక్కుల కోసం పోరాడాలని ఆమె సూచించారు. ఈ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళకు పిలుపునిస్తూ --- అన్యాయానికి ఎదురొడ్డి నిలబడండి, భయాన్ని జయించి సమానత్వ సమాజ నిర్మాణంలో ముందుండండి అని పోశాల సరస్వతి పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ మహిళా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీలత, సెక్రటరీ లక్ష్మీ మరియు పెద్ద ఎత్తున బస్తీ వాసులు పరిగి జ్యోతి ,పి. కృష్ణవేణిలావణ్య, హారిక తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్ (కలన్) గ్రామంలో 2002-2003 సంవత్సరానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థులు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం (23 సంవత్సరాల)ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు.తమకు చదువులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను ఘనంగా సత్కరించి,కేక్ కట్ చేశారు.తమ తోటి విద్యార్థి గౌరారం గ్రామానికి చెందిన ఎర్ర గంగాధర్ అనారోగ్యంతో చనిపోవడంతో గంగాధర్ భార్యకు 25 వేల నగదు రూపంలో ఆర్థిక సహాయాన్ని పూర్వ విద్యార్థులు అందజేశారు.తమ తోటి విద్యార్థి అయిన గుంట అనిత హనుమాన్లు రాంపూర్ (కలన్) గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన సందర్భంగా పూర్వ విద్యార్థులు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ గురువులు పద్మ,శంకర్,సూర్య కుమార్,బుజ్జయ్య,మతిన్,యమునా,బస్వరాజ్,విట్టల్,హనుమ గౌడ్,కృష్ణ,మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం




క్రైమ్ మిర్రర్ వలిగొండ:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో మైనార్టీ జిల్లా నాయకుడు మహమ్మద్ అబ్దుల్ రవుఫ్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని,ఈ మాసంలో ప్రతి ఒక్కరు ఉపవాసంతో అల్లాహ్ ను ప్రార్థిస్తారని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ముస్లిం మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించిన వ్యక్తి మోసం చేశాడని యువతి ఆత్మహత్య



క్రైమ్ మిర్రర్ వలిగొండ:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఎం తుర్కపల్లి గ్రామానికి చెందిన ముంత స్వామి కూతురు ముంత మమత తాను ప్రేమించిన వ్యక్తి మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన మార్ల మచ్చ గిరి తనను ప్రేమించి వేరే అమ్మాయిని పెళ్లి చేసుకోవడానికి సిద్ధమవుతున్నాడని, మనస్థాపానికి గురై సూసైడ్ నోట్ రాసి ఇంట్లోఎవరు లేని సమయంలో సీలింగ్ ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.అమ్మాయి తండ్రి ముంత స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ యుగేందర్ గౌడ్ తెలియజేశారు.

## మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు



### ఏళ్ల ప్రదీప్ రెడ్డి-వెంకట సౌజన్య వివాహ వేడుకల్లో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 08(క్రైమ్ మిర్రర్):** రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన ఏళ్ల మధుసూదన్ రెడ్డి-సుకన్య దంపతుల కుమారుడు, మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు ఒకరైన ఏళ్ల ప్రదీప్ రెడ్డి-వెంకట సౌజన్య నూతన దంపతుల వివాహము చౌటుప్పల్ మండల ఎల్లగిరి శ - రోడ్డులో రిక్కల నిర్మల నర్సిరెడ్డి గార్డెన్స్ లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ విజయలక్ష్మి లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ వైస్ ఎంపిపి వెలిజాల రామచంద్రం, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, ఉప్పల కృష్ణ, రాచకొండ రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు, బద్దుల మురళి యాదవ్, మారగోని శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు కొండ నవీన్ గౌడ్, ఈసం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగావైభవంగా శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం





క్రైమ్ మిర్రర్ వలిగొండ:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మాందాపురం గ్రామములో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.18 వ వార్షికోత్సవంలో భాగంగా డప్పుచాపుల్లతో మహిళా కోలాటలతో వేద పండితుల వేదమంత్రాలతో దేవాలయ నిర్మాణ దాతలు సోలిపురం ప్రభాకర్ రెడ్డి యూఎస్ఏ సోలిపురం వెంకటరెడ్డి డాక్టర్ రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మాజీ జెడ్పిటిసి కుసంగి రాములు గ్రామం పంచాయతీ పాలకమండలి సమక్షంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ ఆంజనేయ స్వామి నవగ్రహ నాగేంద్ర స్వామి ఆలయసముదాయంలో కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.స్వామివారికి పట్టు వస్త్రాలు గుడి నిర్మాణ దాతలు సోలిపురం వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు అందజేయడం జరిగింది.అధిక సంఖ్యలో మహిళలు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొని అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి,మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి సోలిపురం రాంరెడ్డి సోలిపురం ఉపేందర్ రెడ్డి,అధిక సంఖ్యలో భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో మహిళా సేవలు అమూల్యమైనవి

**చౌటుప్పల్.మార్చి 8. క్రైమ్ మిర్రర్ :** సమాజ అభివృద్ధికి, కుటుంబ వ్యవస్థ బలోపేతానికి మహిళలు చేస్తున్న సేవలు అమూల్యమైనవి కానుగు వెంకటయ్య అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను సంఘ భవనము నందు ఘనంగా నిర్వహించారు. పారిశుద్ధ కార్మికురాలు గుండేటి పారిజాత, గాయని కోణం వినోద లను శాలువాలతో, క్యాష్ అవార్డుతో ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు విద్య,ఉపాధి, రాజకీయ వ్యాపారాలు వంటి ప్రతి రంగంలో ముందంజలో ఉండి సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని తెలిపారు. ముమ్ముందు తాము ఎంచుకున్న వృత్తిలో అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు భీమిడి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కానుగుల వెంకటయ్య, జిల్లా కార్యదర్శి బాతరాజు ఆగయ్య, మండల ఉపాధ్యక్షులు నారగోని కృష్ణగౌడ్, మహిళా ప్రతినిధి బద్ధం వసంత, చొల్లేటి రాజయ్య, లక్ష్మినారాయణ, లక్ష్మయ్య, రమేష్, మండల కార్యవర్గ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్

**చౌటుప్పల్.మార్చి 08. క్రైమ్ మిర్రర్ :** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు ఏళ్ల ప్రదీప్ రెడ్డి వివాహ వేడుకలకు ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ప్రతినిధి పెద్దగోని మౌనిక గౌడ్,జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ పెద్దగోని రమేష్ గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్,17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.కె యూసుఫ్,తాజ్ పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 9-3-2026


# బుగ్గారెడ్డి క్లినిక్స్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ షాబాద్:** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని హైతాబాద్ గ్రామంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో డాక్టర్ అనురాగ్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "బుగ్గారెడ్డి క్లినిక్స్" ను రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి క్లినిక్‌ను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వైద్య పరికరాలను పరిశీలించి వైద్య సేవల వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం ఎంతో ఆనందకరమని అన్నారు. ప్రస్తుతం హైతబాద్ పరిసర ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, అనేక పరిశ్రమలు మరియు కంపెనీలు స్థాపించబడుతున్న నేపథ్యంలో ఇక్కడ జనాభా కూడా పెరుగుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు చిన్న చిన్న ఆరోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా తమ గ్రామానికి సమీపంలోనే వైద్య పరీక్షలు, చికిత్సలు పొందే అవకాశం కల్పించేందుకు బుగ్గారెడ్డి క్లినిక్స్ ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు.డాక్టర్ అనురాగ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ క్లినిక్‌లో సాధారణ వైద్య సేవలతో పాటు వివిధ ఆరోగ్య పరీక్షలు, రోగ నిర్ధారణ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఈ ఆసుపత్రి ముఖ్య లక్ష్యమని చెప్పారు. ఇలాంటి సేవల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలు సకాలంలో చికిత్స పొందే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ అనురాగ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే సంకల్పంతో బుగ్గారెడ్డి క్లినిక్స్‌ను ప్రారంభించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు పెద్ద పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా ఇక్కడే అవసరమైన వైద్య సేవలు అందించేలా క్లినిక్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. ఆధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది ద్వారా రోగులకు ఉత్తమ వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని వైద్య సదుపాయాలు కూడా ఈ క్లినిక్‌లో అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్పంచ్ శాంతమ్మ, యాదయ్య, నాయకులు జనార్దన్ రెడ్డి, ఖాజామియా, సుభాష్ రెడ్డి, శ్రీనివాస్, జంగిరి, విష్ణువర్ధన్ రెడ్డి, శేఖర్, శ్రీనివాస్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆసుపత్రి సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సమాజ నిర్మాణంలో మహిళలది స్ఫూర్తిదాయక పాత్ర: సర్పంచ్ రమాదేవి





**మునుగోడులో మహిళ దినోత్సవ వేడుకలు**

**పంచాయతీ కార్మికులను సన్మానించిన సర్పంచ్**

**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి**

**మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్**

మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి: గ్రామ అభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర అని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్ అన్నారు..మునుగోడు మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్ ఆధ్వర్యములో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు..మహిళ కార్మికులను,అంగన్వాడి,మరియు ఆశా వర్కర్లను, గ్రామస్తులను, మహిళా డాక్టర్ లను సర్పంచ్ పాలకూరి రమాదేవి శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రోత్సహించారు..కేక్ కట్ చేసి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.సమాజ నిర్మాణంలో స్ఫూర్తిదాయక పాత్ర పోషించేది మహిళలే అన్నారు..మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సర్పంచ్ ఆకాంక్షించారు..గ్రామ పంచాయతీ ఆవరణలో చిన్నాపెద్ద తేడా లేకుండా అందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చి ఐకమత్యంతో మొట్టమొదటిసారిగా సర్పంచ్ పాలకూరి రమాదేవి మహిళా దినోత్సవ వేడుకలు జరపడం మాకు చాలా ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడమే కాకుండా సమాజంలో వారి స్థానాన్ని మరింత బలోపేతం చెస్5హయన్నారు. ఈ... కార్యక్రమములో మహిళ డాక్టర్ సరళ మేడం,సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి,వార్డు సభ్యులు,అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



# రెయిన్ బో విద్యా సంస్థల్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లుల పాత్ర ఎనలేనిది**


**విద్యార్థుల తల్లులకు ప్రత్యేక సన్మానం**

**కూకట్ పల్లి, మార్చి 08 (క్రైమ్ మిర్రర్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని బాలానగర్ పద్మారావు నగర్ లో స్థానిక రెయిన్ బో ఇంటిగ్రేటెడ్ జూనియర్ ఛ డిగ్రీ కాలేజీ ఆవరణలో మహిళా శక్తిని చాటేలా వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాశాల విద్యార్థుల తల్లులు పెద్ద ఎత్తున హాజరై, ఉత్సాహంగా పాల్గొన్నారు.కళాశాల యాజమాన్యం, ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లుల పాత్ర అమూల్యమని పేర్కొంటూ, హాజరైన తల్లులందరినీ కళాశాల తరపున ఘనంగా సన్మానించారు.విద్యార్థినులు మహిళా సాధికారత, సామాజిక బాధ్యతలపై ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు అలరించాయి. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ప్రతి విజయవంతమైన వ్యక్తి వెనుక ఒక తల్లి కృషి ఉంటుంది. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న నేటి కాలంలో, తల్లులు తమ ఆరోగ్యంతో పాటు తమ హక్కుల పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలి" అని వక్తలు అభిప్రాయపడ్డారు.కళాశాల ప్రాంగణం అంతా రంగురంగుల దుస్తుల్లో విచ్చేసిన మహిళలతో పండుగ వాతావరణాన్ని తలపించింది. తమ కోసం ఇలాంటి ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థుల తల్లులు ఆనందం వ్యక్తం చేస్తూ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు వారసత్వాన్ని అందించేది మహిళలే

**ప్రముఖ సైకాలజిస్ట్ రమా రావి**

**బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాలలో కోలాహలంగా మహిళా దినోత్సవ వేడుకలు**



**కూకట్ పల్లి, మార్చి 07 (క్రైమ్ మిర్రర్) :** భవిష్యత్తుకు వారసుల అందించేది మగవాళ్ళు కాదని ఆడవాళ్లే విషయాన్ని అందరూ గుర్తించాల్సిన అవసరం ఉందని ప్రముఖ సైకాలజిస్ట్ రమ రావి అన్నారు. రంగారెడ్డి నగర్ లోని బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పితృ సౌమ్య వ్యవస్థలో మహిళ పాత్రను తక్కువ చేయడం జరిగింది కానీ వాస్తవం మాత్రం అందుకు విరుద్ధమన్నారు. పిల్లల పెంపకం నుంచి మొదలుకుంటే మన సంస్కృతి సాంప్రదాయాలను తరతరాలకు అందిస్తే గొప్ప అదృష్టం మహిళలకు దక్కిందని కొనియాడారు. నేటి యువత మన సంస్కృతి సాంప్రదాయాలు తెలియక యూట్యూబ్ లను సోషల్ మీడియాలను ఆశ్రయించడం ఆందోళనకరమన్నారు. తల్లి నుంచి నేర్చుకున్న పద్ధతులు విధానాలను మీ పిల్లలకు అందించాలని తల్లులకు సూచించారు. లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ సెకండ్ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ డాక్టర్ అవాంత్ రెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి నుంచే పిల్లల్ని సన్మార్గంలో తీర్చిదిద్దే బాధ్యత తల్లులు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైనే ఉందని తెలిపారు. పిల్లలను అతి ప్రేమతో పెంచే వద్దని మంచి చెడు తెలిసే విధంగా పెంచాలని కోరారు. ఈ సందర్భంగా సుమారు 400 మంది మహిళలను బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాల యాజమాన్యం సన్మానించింది. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ వినోద్ జాదవ్, డైరెక్టర్ అస్మిత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పెంచిన వంట గ్యాస్ ధరను ఉపసంహరించుకోవాలి


**సిపిఎం కూకట్పల్లి మండల కమిటీ డిమాండ్**

**బాలానగర్, మార్చి 08 (క్రైమ్ మిర్రర్) :** పెంచిన వంట గ్యాస్ ధరను, వాణిజ్య సిలిండర్ ధరను ఉపసంహరించుకోవాలని కోరుతూ సిపిఎం కూకట్ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కూకట్ పల్లి వెంకట్రావు నగర్ కాలనీలో, హనుమాన్ నగర్ బస్తీలో నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యవర్గ సభ్యులు ఐ రాజశేఖర్, కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్, మండల కమిటీ నాయకులు పల్లి ధర్మారావు, సిఐ టీ యు నాయకులు బోరెల్లి రాములు, డివైఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి చైతన్య పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ రెండు దేశాలు కలిసి ఇరాన్ పై కక్షపూరితంగా దాడి చేస్తూ యుద్ధాలను కొనసాగిస్తున్నదని దీని మూలంగా చమురు గ్యాస్ ధరలు కోతలు విధించబడినయని, దీంతో కేంద్ర బిజెపి ప్రభుత్వం నక్క పై తాటికాయ పడ్డట్టుగా వంటగ్యాస్ ధర 60 రూపాయలకు పెంచుతూ అలాగే వాణిజ్య సిలిండర్ ధర 115 రూపాయలకు పెంచుతూ మూ ల్గే నక్క పై తాటికాయ పడ్డట్టు సామాన్యులపై భారాలు మోపిందని అన్నారు. ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయని ఏమి కొనలేని తినలేని పరిస్థితిలో చాలీచాలని జీతాలతో సామాన్య ప్రజలు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని, ఇప్పుడు చమురు ధరలు, గ్యాస్ ధరలు పెంచేసి మరింత భారం వేసిందని అన్నారు. అందుకే యుద్ధాలు వద్దు శాంతి ముద్దు అని సిపిఎం పార్టీ ఎప్పటినుంచో హెచ్చరిస్తున్న మోడీ మాత్రం ఇజ్రాయిల్ తో ట్రంప్ తో దోస్తీ చేస్తూ మన విదేశాంగ విధానాన్ని తాకట్టు పెట్టిందని అన్నారు. ఇప్పటికైనా మేల్కొని యుద్ధాలను ఖండించాలని, శాంతిని కోరాలని డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జయపాల్, జై శివ, హేమ, లక్ష్మి, ఆదర్శ, మల్లమ్మ, అభిలాష్, నందిని, జాన్ వెస్లీ, కృష్ణారావు, బాలరాజ్, త్రివేణి, లక్ష్మీనారాయణ, జ్యోతి, పార్వతి, భారతి, రజిత, బేగం, జ్యోతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.


**క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు**

**కంటెంట్ రైటర్లు కావలెను**

**సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం**



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.


సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

**9393929595**

# మహిళల భద్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలి

## మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి సునీతా మహేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, మార్చి 08 (క్రైమ్ మిర్రర్) :** మహిళల భద్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం హౌసింగ్ బోర్డు ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి సునీతా మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి మహిళ ఎవరికి దేనికోసం భయపడాల్సిన అవసరం లేదని అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోవాలని పిలుపునిచ్చారు. బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకంలో మహిళలకే పెద్ద పీట వేస్తుంది అన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో సీఎం పనిచేస్తున్నారన్నారు. ప్రతి మహిళ వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంప్రదాయ నృత్యాలు ఆహుతులను విశేషంగా ఆలోచించాయి. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ చూపిన పలువురు మహిళలను శాలువాలతో, మెమెంటోలతో సత్కరించారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకుడు గాలి బాలాజీ, మేడ్చల్ జిల్లా మహిళా పార్టీ అధ్యక్షురాలు లక్ష్మి, ఏఎంసీ చైర్మన్ పుష్పరెడ్డి, పార్టీ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు, నాయకురాలు, బ్లాక్ డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.



## నాంపల్లి లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఆది వారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అన్ని సంఘాలలోని మహిళలు అందరూ కలిసి కేక్ కట్ చేసి అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నక్క చంద్రశేఖర్, ఉప సర్పంచ్ పానుగంటి నిర్మల వెంకన్న గౌడ్, సీనియర్ పత్రిక విలేకరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాలెంక గురుపాదం, బీసీ మహిళ అధ్యక్షురాలు బిరుదోజు యాదమ్మ, ఐ ఐ కె పి మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు వీరమల్ల శైలజ గ్రామ సంఘం అధ్యక్షులు పోలోజు అరుణ, యాదమ్మ, విఓఏ మండలం అధ్యక్షురాలు ఎస్ కే సైదా బేగం, రోజా, సంతోష, ఆశ వర్కర్లు ఎదుల్ల సునీత, కోరే లలిత, తదితర మహిళా సంఘాల మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, మార్చి 08 (క్రైమ్ మిర్రర్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళా సోదరీమణుల మధ్య కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సోదరీమణులను శాలువాతో సత్కరించి వారికి కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కుటుంబ భారాన్ని మోస్తూ, ఉద్యోగ బాధ్యతలను నెరవేస్తున్న మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జిల్లా గోపాల్, కర్క రవీందర్, ప్రసాద్ రెడ్డి, మల్లేష్, తుకారాం, రాజు, అరుణ్, కృష్ణ, రమేష్, నరేష్ మహిళా సోదరీమణులు ఉమావతి గౌడ్, అనితా శ్రీపాద్, మంగమ్మ, శ్యామల, జ్యోతి, సుజాత, హరిత, అరుణ, రమాదేవి, ఉమా, పద్మ , శోభ, లావణ్య, శిరీష, అనురాధ, లత, శాంత, సంధ్య డివిజన్ పరిధిలోని మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి మండలం పర్వేద గ్రామంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు

**పాల్గొన్న సర్పంచ్ సురేందర్ గౌడ్, ఉప సర్పంచ్ సునీత వెంకట్ రెడ్డి.**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి మండలం పరివేద గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సురేందర్ గౌడ్, ఉప సర్పంచ్ సునీత వెంకట్ రెడ్డి లు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కూడా మహిళలను గౌరవిస్తున్నదని తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళలు జరుపుకుంటున్నారని చెప్పారు. ఈ మహిళా దినోత్సవాన్ని గ్రామంలో మహిళలతో ఆటలు పాటలతో సంతోషంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం గ్రామపంచాయతీ కార్యదర్శి వసంత, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మంజుల, పద్మజ, పుష్పమ్మ, పర్వేద పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగ్ రావు, కవిత, మహిళా సంఘాల సభ్యులు పావని, మమత, అంగన్వాడీ టీచర్ వై. అనసూయ, ఆశా వర్కర్లు, ఎం బి ఫౌండేషన్ మంగ తదితరులు పాల్గొన్నారు.



## మణికొండలో షీ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి



**గండిపేట(క్రైం మిర్రర్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచ చిత్రపటంలో చూడ ముచ్చటగా ఉన్నా మణికొండలో మాత్రం పేరుకు పెద్ద ఊరుకు దిబ్బ మాదిరి ఉందని ది సిటిజన్స్? కౌన్సిల్ సభ్యులు ఆరోపించారు. ఆదివారం మణికొండలో కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మణికొండలో కనీసం మహిళల కోసం షి టాయిలెట్స్? కట్టాలని ఆలోచన కూడా అధికారులకు రాలేదని, ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయాలని చిత్తశుద్ధి లేని ప్రజాప్రతినిధులు మొత్తం సమయం నిద్దరావస్తలో గడిపారని ఆరోపించారు. మణికొండ పరిసర ప్రాంతాలలో ఐటీ కారిడార్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా ఉందన్నారు. విద్యార్థినిలు, ఉద్యోగిణులు, గృహ సహాయకులు, వీధి వ్యాపారులు, రోజు వారి బాటసారులు, ప్రయాణికులు పెద్ద సంఖ్యలో ఇక్కడ సంచరిస్తు ఉంటారని వారికి ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇక్కడ ఉన్న ప్రధాన రహదారులైన షేక్ పేట పైప్ లైన్ రోడ్, ఓ యు కాలనీ మర్రిచెట్టు రోడ్, గోల్కొండ చింత చెట్టు అలకాపూర్ రోడ్డు, ప్రాచీన పుప్పాలగూడ రోడ్, మణికొండ జంక్షన్ పుర జనులు కదలాడే ప్రాంతాలల్లో మహిళల కోరకు ప్రజా మరుగుదొడ్లు కేవలం మర్రిచెట్టు జంక్షన్ వద్ద తప్ప వేరే ఎక్కడ మచ్చుకు ఒకటి కూడా లేదని ప్రజలు నిరసనలతో అధికారులపై దుయ్య బడుతున్నారు. స్వతంత్రం వచ్చి 78 సంవత్సరములు అయినను మహిళలకు గౌరవం, ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ఆలోచించి సౌకర్యాల కల్పనకు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం ఈ ప్రదేశమంతా హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం అయిన తరుణంలో, అధికారుల ఏలుబడిలో పరిపాలన కొనసాగుతున్న దృష్ట్యా, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రభుత్వ అధికారులు ఇట్టి విషయమై మానవతా దృక్పథంలో ఆలోచించి సరి అయిన నిర్ణయం తీసుకొని ముందుకు సాగాలని కోరడం జరిగిదన్నారు. ఒక వేళ స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం ప్రజాప్రాయోగ కార్యక్రమానికి ముందుకురాని యెడల సదరు అధికారులు స్పందించి సమీప ఐటీ కంపెనీల ద్వారా కార్పొరేట్ సామాజిక బాధ్యత సహకారంతో, మహిళలకు గౌరవ ప్రదమైన, సురక్షితమైన పట్టణ వాతావరణం కల్పించే దిశగా అడుగు ముందుకు సాగుతూ కనీసం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని మణికొండలోని ముఖ్య ప్రాంతాల్లో షి టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేవంలో బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, సుమనళిని, బొడ్డు శ్రీధర్, దేవిప్రియ తదితరులున్నారు.



## గుండాల ఎస్సై ఎం తేజం రెడ్డిని మర్యాద పూర్వకంగా కలయిక..

**రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జై గౌడ్ ఉద్యమ నాయకులు దంతురి శ్రీనివాస్ గౌడ్**

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 08:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం ఆదివారం రోజున స్థానిక ఎస్సై ఎమ్ తేజం రెడ్డి ని గుండాల పి ఎస్ పరిధిలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఈ సందర్భంగా ఎస్సై ఎమ్ తేజం రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీస్ శాఖ కిలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రాంతంలోని శాంతి భద్రతల పరిస్థితులు, గ్రామాల్లో ప్రజలకు ఎదురవుతున్న కొన్ని సమస్యల గురించి చర్చించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా పనిచేస్తుందని ఎస్సై తేజం రెడ్డి తెలిపారు. అలాగే ప్రజలు కూడా చట్టాలను గౌరవిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని, గ్రామాల్లో ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ మర్యాదపూర్వక సమావేశంలో పరస్పర అభిప్రాయాలు పంచుకుంటూ సమాజంలో శాంతి భద్రతలు కాపాడేందుకు కలిసి పనిచేయాలని ఎస్సై తేజం రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విలేకర్ అంబాదాస్, దంతురి శ్రీనివాస్ గౌడ్, సాయి అంకిత్, పాల్గొన్నారు.



## లామ్రా సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో సారి కుర్తా పైజామా పంపిణీ

**కుత్బుల్లాపూర్ బిఎస్పీ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మహమ్మద్ లామ్రా అహ్మద్**

**కుత్బుల్లాపూర్, మార్చి 08 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గిరి నగర్ డివిజన్ పరిధిలో లామ్రా సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో రమదాన్ ముబారక్ సందర్భంగా 500 మందికి సారి, కుర్తా పైజామాలు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బిఎస్పి పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మహమ్మద్ లామ్రా అహ్మద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లామ్రా అహ్మద్ మాట్లాడుతూ ముందుగా ముస్లిం సోదర సోదరీమణులకు అందరికీ రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లా ఆశీస్సులు మి ప్రేమ అభిమానాలు ఉంటే రాబోయే రోజుల్లో ఇలాంటి ఎన్నో సేవలు చేస్తా అని అన్నారు. ఈ సందర్భంగా ఫర్జానా బేగం మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా లామ్రా సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల, నిత్యవసర సరుకులు, బట్టలు పంపిణీ చేశారు. అహ్మద్ భయ్యా కులమతా బేధాలు లేకుండా ప్రతి ఒక్కరికి నేను ఉన్న అంటూ ముందుకు వచ్చి ఎంతో మందికి సహాయం చేయడం గొప్ప మనసు. ఇంత మంచి మనసు ఉన్న మనిషికి ఆ దేవుడి ఆశీసులు ఎల్లపుడు వారికి వారి కుటుంబ సభ్యులకు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు ,కలని వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు భరోసాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం**



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 08:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలో మార్నింగ్ వాక్ లో భాగంగా ప్రజలను కలుస్తూ వారి బాగోగులు అడుగుతూ వారి సమస్యలకు పరిష్కారం చూపుతూ నడకను సాగించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. వారు ఉదయపు నడక సందర్భంగా మాట్లాడుతూ ఒక్క గజం భూమి కూడా ఎక్కడకి పోదని..ఎవరు అధైర్యపడవద్దని యాదగిరిగుట్ట పట్టణంలోని పలు కాలనీలలో అయిలయ్య ప్రజలకు భరోసాగా బయలుదేరి పర్యటించారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బీసీ కాలనీలలో ప్రజలతో మాట్లాడి అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఈ భూములు ఈ ప్లాట్స్ ఈ ఇల్లులను ఎవరు ముట్టుకోరని సర్వ అధికారాలు మీవేనని వారికి ధైర్యం నింపారు. ఈ పర్యటనలో స్థానిక అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు స్వయంగా ప్రజలకు హామీ ఇచ్చారు. తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు బీర్ల అయిలయ్య ఆదేశించారు. అసత్య ప్రచారాల వల్ల కన్నీరు మున్నీరు అవుతున్న ప్రజలను కలసి ఎవరు బాధపడవద్దని భరోసానిచ్చారు. యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వం ఇచ్చిన స్థలాలు, ఇల్లు పోతాయనే భయం అవసరం లేదని.. కొంతమంది ధర్నాలు చేస్తున్నారు వాటిని నమ్మవద్దని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. నిషేధిత జాబితాలో అవి ఉన్నప్పటకీ వాటికి ఏలాంటి ధోకా కాలేదని ఆయన స్పష్టం చేశారు.

# మహిళలకు, ఆడపిల్లలకు సమాన హక్కులు మరియు స్త్రీ హింస లేని నవ సమాజాన్ని నిర్మిద్దాం: సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ భారత రాణి

## ఎయిడ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం






**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** మహిళలు ఆడపిల్లలకు అన్ని రంగాల్లో సమాన హక్కులు లభించేలా స్త్రీ హింసకు తావులేని నవ సమాజాన్ని నిర్మించడానికి మనమందరం పాటుపడాలని జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి గుంటుపల్లి భారత రాణి పిలుపునిచ్చారు. ఎయిడ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన సంక్షేమ కళాశాల బాలికల హాస్టల్ ఎన్ఎస్పి క్యాంపు నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో సమాన అవకాశాలను పొందాలంటే ఒక్క విద్య ద్వారానే అది లభిస్తుందని అన్నారు. నవభారత నిర్మాణంలో మహిళలు, ఆడపిల్లలు కీలక పాత్ర పోషించబోతున్నారని, వారు అన్ని రంగాల్లో రాణిస్తూ భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని అభిప్రాయపడ్డారు. సమయపాలన, స్వీయ క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించి భారతావనికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. మరో అతిథి శ్రీమతి వీరభద్రమ్మ అర్బన్ సిడిపిఓ మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా వివిధ రకాల పథకాలతో బాలల మహిళల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. కౌమార దశలో ప్రేమ, ఆకర్షణలకు లోను కాకుండా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిరంతర సాధన చేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆత్మగౌరవంతో జీవించేలా కళాశాల స్థాయి నుంచి వ్యక్తిత్వ నిర్మాణం జరగాలని సూచించారు. భరోసా ఎస్సై షాహినా మాట్లాడుతూ 16 నుంచి 24 సంవత్సరాల వయసులోని మన యొక్క భవిష్యత్తు నిర్మాణం జరుగుతుందని, మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మనల్ని మనం ఆత్మ పరిశీలన చేసుకుని జీవితంలో స్థిరపడేలా ప్రణాళికలు రచించుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ వల్ల కలిగే అనర్థాలను మరియు వివాహానికి ముందే చదువుకు తగిన అర్హత కలిగిన ఉద్యోగం పొందాలని ఆకాంక్షించారు. తద్వారా గృహహింస, స్త్రీ హింస ను అరికట్ట వచ్చని సూచించారు. ఎయిడ్ సేవా సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ లింగ సమానత్వం అనేది ఇంటి నుంచి ప్రారంభం కావాలని అన్నారు బాలబాలికలను సమానంగా చూడడం సమాన విద్యా అవకాశాలను కల్పించడం ఆడపిల్లలకు ఇష్టమైన రంగంలో ఎదిగేలా ప్రోత్సహించడం ద్వారా స్త్రీ సాధికారిక సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. తమ సంస్థ ద్వారా బాలలు మహిళల యొక్క సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు ఈ సంవత్సరం మహిళలు మరియు బాలికల హక్కులు న్యాయం కొరకై చర్య అను నినాదంతో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ... జిల్లా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే యువతలు సామాజిక మాధ్యమాలు సెల్ ఫోన్, ఇంటర్నెట్ అంటూ కాలయాపన చేయకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని కెరియర్ కు ఎటువంటి ఒడిదొడుకులు లేకుండా సాఫీగా జీవితంలో స్థిరపడే విధంగా వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులుకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, సమ సమాజ స్థాపనకు తమ వంతు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం హాస్టల్స్ లో అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం నిర్వహించే వసతి గృహాల్లో చదివిన విద్యార్థులు మంచి వ్యక్తిత్వ నిర్మాణంతో విజయం సాధించాలని ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని కోరారు. విదేశీ ఉన్నత విద్యకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా అతిథులందరినీ శాలువా, బొకేలతో సత్కరించారు ప్రత్యేకంగా హాస్టల్ నందు వంట చేస్తున్న మహిళలను కూడా శాలువా మరియు బొకేలతో అతిథులందరి చేతులమీదగా సత్కరించడం జరిగింది. అనంతరం యువతులకు మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఎయిడ్ సేవా సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు, కోఆర్డినేటర్ కె శ్రీనివాస్, వాణి హరి ప్రసాద్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కోటపాటి రుక్మారావు, వార్డెన్ సిహెచ్.నాగమణి, టీం సభ్యులు రాందాస్ రవిచంద్ర , మిత్ర, ఏఎన్ఎం సౌజన్య మరియు హాస్టల్ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నల్లచెరువు సుందరీకరణ ప్రారంభోత్సవం

### సభకు వచ్చేవారు తమ వాహనాలను మెట్రో పార్కింగ్ లో పార్క్ చేయాలి

### కూకట్ పల్లి ట్రాఫిక్ సిఐ తిమ్మప్ప



**కూకట్ పల్లి, మార్చి 08 (క్రైమ్ మిర్రర్) :** నేడు జరగబోయే నల్ల చెరువు సుందరీకరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చే అవకాశం ఉందని ట్రాఫిక్ సీఐ తిమ్మప్ప ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ తిమ్మప్ప మాట్లాడుతూ వేదిక సమీపంలో స్థలాభావం ఉన్న కారణంగా సభకు వచ్చే వారు తమ వాహనాలను మెట్రో పార్కింగ్ లో కానీ, ఐడీఎల్ సరస్సు సమీపంలో పార్క్ చేసి కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఈ ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి సూచనలను పాటించాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తిమ్మప్ప కోరారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు గొప్ప వరం

### నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, మార్చి 08 (క్రైమ్ మిర్రర్):** ముఖ్యమంత్రి సహాయనిది నిరుపేదలకు గొప్ప వరమని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ కాలనీ వాసులు బోలె సుబ్బారావు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నరు. చికిత్సకి సరిపడ్డ డబ్బులు లేక స్థానిక మాజీ కార్పొరేటర్ కే ఏం గౌరీష్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే సుబ్బారావు కి స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు ) సీఎంఆ ర్ఎఫ్- ఎల్ఓసి మంజూరి పత్రాలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ సౌజన్యంతో నేడు రైతులకు శిక్షణ కార్యక్రమం

### పల్లెర్ల రైతు వేదికలో శిక్షణ

### మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలోని రైతు వేదికలో నేడు(తేదీ:09-03-2026)సోమవారం ఆత్మ సౌజన్యంతో రైతులకు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై ఏరువాక శాస్త్రవేత్తలు శిక్షణ ఇచ్చి అవగాహన కల్పిస్తారనీ రైతులు, ప్రజలు హాజరై శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ అధికారి పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.



## వివిధ వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న బూడిద బిక్షమయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం తుర్కల షాపురం గ్రామస్తులు వంగూరు గోవింద్ యాదవ్ కుమారుడు అనిల్ యాదవ్-మనస్సి, ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామస్తులు తిమ్మారెడ్డి అశోక్ రెడ్డి కుమారుడు హరీష్ రెడ్డి- స్రవంతి రెడ్డి,కొరటికల్ గ్రామస్తులైన ఎరుకల రాములు గౌడ్ కుమారుడు శ్రీకాంత్ గౌడ్- మానస మరియు రాయిపల్లి మాజీ సర్పంచ్ పంజాల వెంకటేష్ గౌడ్ కుమార్తె శ్రీఉష -సాయి తేజ గౌడ్ వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు ఏరియా హాస్పిటల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఏరియా హాస్పిటల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ తరపున కౌన్సిలర్లు పాకాల మౌనిక హరీష్, యాట శివ,బీజాని కళ్యాణి మధు వారి ఆధ్వర్యంలో హాస్పటల్లో పనిచేసే మహిళ ఉద్యోగులు మరియు సిబ్బంది అందరికీ శుభాకాంక్షలు తెలియజేసి శాలువలతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అలాగే వారి సహకారం హాస్పటల్లో ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు చైర్మన్ బీజని బాలమణి భాస్కర్,హాస్పిటల్ డాక్టర్స్, మహిళా ఉద్యోగులు,సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బీర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు రూపా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకల

**గండిపేట(క్రైం మిర్రర్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మణికొండ డివిజన్లో ఆదివారం బీర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు రూపా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. అల్కాపూర్ టౌన్షిప్ రోడ్ నెంబర్ 4 లోని సెలబ్రేషన్ క్లబ్ లో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా సమాజంలో మహిళల యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ అనేక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆటపాటలతో మహిళలు మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మహిళా విభాగం నాయకురాలు, వివిధ కాలనీల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్న గ్రామ మహిళ ఉద్యోగులకు సన్మానం

### మహిళలే కుటుంబానికి, గ్రామానికి,రాష్ట్రానికి,దేశానికి, అభివృద్ధి ప్రధాతలు



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాయిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో మహిళా పాలకవర్గాన్ని,ఆశా కార్యకర్త, అంగన్వాడీ టీచర్,అంగన్వాడి ఆయా,మహిళా సంఘాల అధ్యక్షులకు మరియు గ్రామ పంచాయతీ సిబ్బందికి శాలువాలు కప్పి వారు చేస్తున్న సేవలకు గుర్తు చేసుకొని వారిని గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆదివారం రోజు మహిళలను గౌరవించుకోవడం ఆనందంగా ఉన్నదని అన్నారు. ఒక గ్రామం అభివృద్ధి చెందాలంటే అక్కడి మహిళలు గౌరవించబడాలి అనే సంకల్పంతో గ్రామ పాలకవర్గం ఎప్పుడు గ్రామ మహిళా శక్తికి అండగా ఉండటంతో పాటు బాధ్యతను తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. ఆదివారం రోజు రాయిపల్లి గ్రామ అభివృద్ధి కోసం కష్టపడుతున్న ప్రతి తల్లిని, సోదరిని గౌరవించుకోవడం మన బాధ్యత మహిళ దినోత్సవం రోజు వారందరిని గౌరవించడం నాకు చాలా గర్వకారణంగా ఉందని గ్రామ సర్పంచ్ ఇంద్రాల అంజయ్య తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇంద్రాల అంజయ్య,ఉప సర్పంచ్. పంజాల రామకృష్ణ గౌడ్,రెండవ వార్డ్ మెంబర్ జెట్ట రవి, గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలరాజు,గ్రామ పెద్దలు ముదసాని అంజయ్య,కారోబారు బోడ రామ నరసయ్య,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ పెద్దలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్‌పివి వ్యాక్సినేషన్ ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**వ్యాక్సిన్ మహిళల ఆరోగ్య రక్షణకు కీలకం -- ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**9--14 ఏళ్ల బాలికలకు ఉచిత హెచ్‌పివి టీకాలు**

**గర్భాశయ క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం చర్యలు**

**గండిపేట(క్రైం మిర్రర్):** శంషాబాద్ మండల కేంద్రంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్ సి)లో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా 9 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు ఉచితంగా హెచ్‌పివి టీకాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ నివారణలో హెచ్‌పివి వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని, ఈ టీకా ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన ఈ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని, తల్లిదండ్రులు ఎటువంటి అపోహలు లేకుండా తమ పిల్లలకు ఈ టీకా వేయించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. శంషాబాద్ మండలం పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మేకల వెంకటేష్, జాంగిర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరయ్యారు.

**ఆసుపత్రి సౌకర్యాల పరిశీలన...**

కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను స్వయంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలు, ఔషధాల అందుబాటు వంటి అంశాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అవసరమైన చోట మరిన్ని మెరుగుదలలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమం శంషాబాద్ ప్రాంతంలో మహిళల ఆరోగ్య భద్రతకు మైలురాయిగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని ఆరోగ్య వర్గాలు తెలిపారు.



## నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీమంత్రి మాజీ ఎమ్మెల్యేలు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 08:** యాదాద్రి భువనగిరి జిల్లా సాక్షి దినపత్రిక స్టాపర్ యంబ నరసింహులు కుమారుడు భారతి రాజా-రమ్యశ్రీ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరును ఆశీర్వదించిన మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్,గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన మున్సిపల్ ఛాంబర్ స్టేట్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, చౌటుప్పల్ పాత్రికేయులు



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ సాక్షి జిల్లా ప్రతినిధి ఎంబ నరసింహ కుమారుని వివాహ వేడుకలలో పాల్గొన్న మున్సిపల్ ఛాంబర్ స్టేట్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు. ఆయనతోపాటు పాత్రికేయులు దోనూరి రామిరెడ్డి,ముత్యాల హనుమంత్ రెడ్డి,ఆవుల యేసు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడు మాజీ ఎంపిటిసి కుమారుడి వివాహనికీ హాజరైన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఉప్పల్పహాడ్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి మర్యాల వెంకటేష్ గుప్తా కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.

## పలు వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో పలు వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్.ఇమ్మడి నరసింహ రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన ఎంబ నరసింహులు - జగదాంబ కుమారుడు భారతి రాజు - రమ్యశ్రీ వివాహం.దొంతిరి సోమిరెడ్డి గార్డెన్స్ లో జరిగిన ఎగ్గిడి వెంకటేష్ - ఉపేంద్ర కుమార్తె మానస - చంద్రశేఖర్ వివాహం.వై ఎస్ న్ గార్డెన్స్ లో జరిగిన ఇక్కిరి అనిత - సిద్దులు కుమార్తే సరిత - అనిల్ వివాహం కార్యక్రమాలలో పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మహిళా పోరాట దినోత్సవ స్ఫూర్తితో మహిళల హక్కులకై సంఘటితంగా పోరాడుదాం...

**ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపు**



అంతర్జాతీయ మహిళా పోరాట దినోత్సవ స్ఫూర్తితో నేటికీ మహిళలపై జరుగుతున్న దాడులకు, హత్యలకు, అత్యాచారాలకు, వివక్షకు వ్యతిరేకంగా మహిళలందరం సంఘటిత శక్తితో పోరాడుదామని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపునిచ్చారు. ఆదివారం భువనగిరి మండల పరిధిలోని నందనం గ్రామంలో అంతర్జాతీయ మహిళా పోరాట దినోత్సవం సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో నాడు అనేక రంగాలలో పనిచేసిన మహిళలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం వారిని ఉద్దేశించి నాగమణి మాట్లాడుతూ మార్చి 8 కేవలం మహిళల పండుగ కాదని ఇది పీడితులు, శ్రామికులు పెట్టుబడిదారీ దోపిడీకి , ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా చేసిన పోరాటానికి ప్రతీక అని అన్నారు. అందుకే దీనిని ఒక రణభేరీగా, యుద్ధ గీతంగా భావిస్తారని తెలిపారు. మానవ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అపారమైనదని తెలిపారు. కుటుంబాన్ని నిర్మించడంలో, పిల్లలకు విలువలు నేర్పించడంలో, సమాజాన్ని ముందుకు నడిపించడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఒక తల్లిగా, ఒక గురువుగా, ఒక నాయకురాలుగా, ఒక సేవకురాలుగా, వైద్యురాలుగా, ఒక క్రీడాకారునిగా, ఒక శాస్త్రవేత్తగా, ఒక రక్షకురాలుగా, ఒక రైతుగా, ఒక శ్రామికురాలుగా ఎన్నో రూపాల్లో మహిళలు సమాజానికి మార్గదర్శకులుగా నిలిచారని కొనియాడారు. ఈరోజు మహిళల హక్కులు, సమానత్వం, గౌరవం కోసం జరిగిన పోరాటాలను గుర్తుకు చేసుకునే రోజు అని తెలిపారు. భారత స్వాతంత్ర పోరాటము, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటము నుండి మొదలుకొని అనేక ఉద్యమాలలో, పోరాటాలలో మహిళలు కీలక పాత్ర పోషించారని తెలిపారు. అయితే ఇంకా సమాజంలో మహిళలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని విద్యలో అసమానతలు, ఉద్యోగాల్లో వివక్ష , కుటుంబ మరియు సామాజిక ఒత్తిళ్లు వంటి సమస్యలు ఇప్పటికీ మహిళలకు ఎదురవుతూనే ఉన్నాయని అన్నారు. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో మరింత ముందుకు పోవాలంటే ఇలాంటి స్ఫూర్తిదాయకమైన దినోత్సవాలను ఆదర్శవంతంగా తీసుకొని ముందుకు నడవాలని నాగమణి మహిళలను కోరినారు. వివిధ రంగాలలో పనిచేసిన కొల్లూరి చంద్రమ్మ , కొండాపురం లక్ష్మమ్మ , మోలుగు రాములమ్మ , కొండాపురం కిష్టమ్మ , మోలుగు పద్మ , మోలుగు బాలమని , కొండాపురం కిష్టమ్మలను సన్మానం చేసినారు. ఇంకా ఈ కార్యక్రమంలో కొండాపురం సత్తమ్మ , అల్లంపల్లి సుగుణ , కొండాపురం భాగ్య , కొల్లూరు రాణి , కొండాపురం సరిత , కొండాపురం రేణుక , మోలుగు నాగరాణి , కొమ్ము అండాలు , కొండాపురం సువర్ణ , కొల్లూరు శ్రావణి , కొల్లూరి దీపిక తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో అభివృద్ధి...మహిళలకే సాధ్యం

**మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి**

**త్వరలో ఉచిత హెల్త్ క్యాంప్, జాబ్ మేళా నిర్వహణ...**

**ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్**



**చౌటుప్పల్. మార్చి 08,క్రైమ్ మిర్రర్ :** ఆర్థిక,రాజకీయ, సామాజిక,సాంకేతిక రంగాలలో మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించడం సమాజ ప్రగతికి అత్యంత కీలకమని ఈ ఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని చౌటుప్పల్ పట్టణ కేంద్రం, తంగడపల్లి రోడ్డు లోని ఇ ఎల్ వి ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని చౌటుప్పల్ మండల ఆశా కార్మికులు, అంగన్వాడి కార్మికులు, మున్సిపల్ కార్మికులకు శాలువాలతో ఘనంగా సన్మానించి వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారి చేతుల మీదుగా మహిళా దినోత్సవ వేడుకలకు హాజరైన మహిళలందరికీ చీరలను పంపిణీ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాలలో అవకాశాలను అందిపుచ్చుకొని, చైతన్యంతో ముందడుగు వేయడం ద్వారా దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలన్నారు. సమాజంలోని ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటుతూ... దేశాభివృద్ధిలో కీలకంగా నిలుస్తున్న నారీ శక్తికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక, ఆర్థిక,రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు మహిళా సాధికారత సాధించేందుకు ప్రతి ఒక్కరం పునరంకితమవుదాం అన్నారు.మహిళలు అన్ని రంగాలలో ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలన్నారు.నేటి సమాజంలో మహిళలు విద్యా,విజ్ఞానం, సాంకేతికత,వ్యాపారం వంటి అనేక రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని గుర్తు చేశారు. మహిళలు స్వశక్తితో ఎదగడానికి వారికి కావలసిన సహాయ సహకారాలు ఫౌండేషన్ తరపున అందజేస్తామని హామీ ఇచ్చారు. త్వరలో జాబ్ మేళా నిర్వహించి యువతకు చేయూతనందిస్తానన్నారు . అలాగే హెల్త్ క్యాంపులు కూడా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆలే శ్రీలత, బుడ్డ సురేష్, బత్తుల జయమ్మ దాసు, కొయ్యడ శేఖర్ గౌడ్ , అంగన్వాడి టీచర్లు,పరిశుద్ధ కార్మికులు, ఆశా వర్కర్లు,మహిళలు పాల్గొన్నారు.

# నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శారదా విద్యానికేతన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

**మాజీ కౌన్సిలర్ ఉషారాణి**

గండిపేట(క్రైం మిర్రర్): నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శారదా విద్యానికేతన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా మాజీ కౌన్సిలర్ ఉషారాణి హజరైయ్యారు. మహిళల గొప్పతనాన్ని ప్రశంసించారు. స్కూల్ కరస్పాండెంట్‌ను, ప్రిన్సిపల్‌ను గజమాలతో సత్కరించారు. వ్యవస్థలో మహిళా పాత్రను తక్కువ చేయడం జరిగింది కానీ వాస్తవం మాత్రం అందుకు విరుద్ధమన్నారు పిల్లల పెంపకం నుంచి మొదలుకుంటే మన సంస్కృతి సంప్రదాయాలను తరతరాలకు అందిస్తే గొప్ప అదృష్టం మహిళలకు దక్కిందని కొనియాడారు నేటి యువత మన సంస్కృతి సంప్రదాయాలు తెలియక యూట్యూబ్లను సోషల్ మీడియాలను ఆశ్రయించడం ఆందోళనకరమన్నారు. తల్లి నుంచి నేర్చుకున్నావ్ పద్ధతులు విధానాలను మీ పిల్లలకు అందించాలని తల్లులకు సూచించారు. ఈ సందర్భంగా టీచర్స్‌కు ఫన్ గేమ్స్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.



# సమాజ గతిని మార్చే శక్తి మహిళలకే ఉంది

కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ కురుమ

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**గండిపేట(క్రైం మిర్రర్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మైలర్ దేవ్ పల్లి డివిజన్‌లోని భవన ఋషి కాలనీలో గల శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవన్‌లో నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కొంపల్లి జగదీష్ నేత ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాటేదాన్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ కురుమ, గుమ్మడి కుమార్ హాజరయ్యారు. ఈ వేడుకలకు మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఆడపడుచులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ మాట్లాడుతూ... సమాజ గతిని మార్చే శక్తి మహిళలకే ఉందని కొనియాడారు. నేటి కాలంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తూ అద్భుతాలు సృష్టిస్తున్నారని, వారి ప్రగతి మనందరికీ గర్వకారణమని అన్నారు. మహిళల భద్రత, సంక్షేమం పట్ల ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. గుమ్మడి కుమార్ మాట్లాడుతూ... కుటుంబ బాధ్యతలను మోస్తూనే సమాజ నిర్మాణంలో మహిళలు పోషిస్తున్న పాత్ర వెలకట్టలేనిదన్నారు. నేటి కాలంలో మహిళలు అడుగు పెట్టని రంగం అంటూ ఏదీ లేదన్నారు. ప్రతి ఇంటా ఒక శక్తిగా వెలుగొందుతున్న మహిళలను గౌరవించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. వేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన సోదరీమణులందరికీ వెంకటేష్ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవయువ యూత్ క్లబ్ నిర్వాహకులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమం తో పాటు వచ్చిన మహిళా సోదరీమణులకు శాల్వాలు షీల్డ్ తో పాటు వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. అధ్యక్షులు ఏర్వ కుమార్ నేత, కొంపల్లి జగదీష్ నేత, శ్రీనివాస్, రమేష్ రెడ్డి, హేమలత, స్వప్న, సరితమహేష్, వినిరి డివిజన్ అధ్యక్షులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏర్వ సత్యనారాయణ , కాశిగారి యాదగిరి, నోముల రాము యాదవ్ , రాపోలు సత్యనారాయణ , బాల్ రాజ్ యాదవ్ , భాస్కర్ , మల్లేష్ , జగన్ మరియు స్థానిక నాయకులు,పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ హక్కుల సాధనకై మార్చి 10న చలో హైదరాబాద్

## కుల్కచర్ల మండలం నుంచి మహా ధర్నాకు పిలుపునిచ్చిన ఆర్టిజన్ ఉద్యోగస్థులు



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** ఆర్టిజన్ హక్కుల సాధనకై టిజిపిడిసిఎల్ సెక్రటేరియల్ ఆఫీస్ ముందు చేసే మహాధర్నకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వికారాబాద్ డివిజన్ హెచ్ 82 యూనియన్ ప్రధాన కార్యదర్శి శివని వెంకటయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర పరిధిలోని పనిచేస్తున్న సుమారు 23 వేల మంది ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబి,రూల్స్ ను వర్తింప చేయాలని,విద్యా అర్హతలు బట్టి కన్వర్షన్ చేయాల,కార్మికుందరికీ విద్యుత్ శాఖలో ఒకే సంస్థ ఒకే రూల్స్ ఉంటుంది కానీ మన విద్యుత్ శాఖలో మాత్రం చట్టానికి విరుద్ధంగా రెండు రూల్స్ ప్రైవేటు సెక్టార్ లో ఉన్నటువంటి 1947 బ్రిటిష్ కాలం నాటి చట్టం స్టాండింగ్ ఆర్డర్ అమలు చేసి సుమారు 8 సంవత్సరాలు గడుస్తున్నదని వారు అన్నారు. ఈ ఆర్టిజన్ కార్మికులు సుమారు 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి మాత్రం సపరేట్ గా స్టాండింగ్ ఆర్డర్స్ రూల్ పెట్టి కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తు ఎలాంటి ప్రమోషన్స్ ఇవ్వకుండా మేనేజ్మెంట్ మోసం చేస్తున్నదని,తెలంగాణ ఇంక్రిమెంటు 24 గంటల ఇంక్రిమెంట్ గాని అమలు చేయకుండా శ్రమ దోపిడీకి గురిచేస్తూ చాలీచాలని వేతనాలతో ఆర్థికంగా నష్టపోతున్నామని వారు పేర్కొన్నారు. కావున విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఒకే రూల్స్ అది ఏపీఎస్ఈబి రూలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని, ఎన్నోసార్లు యాజమాన్యానికి అలాగే ప్రభుత్వానికి నోటీస్ ఇవ్వడం జరిగింది, అయినా కానీ ఇప్పటివరకు యాజమాన్యం ప్రభుత్వశీ స్పందించడం లేదని,కావున మార్చి 10న టీజిపిఎస్పీడీసీఎల్ తెలంగాణ ఆఫీస్ సెక్రటేరియట్ హైదరాబాదు నందు మహా ధర్నా నిర్వహించుటకు,విద్యుత్ శాఖలో ఉన్నటువంటి 9ట్రేడ్ సంఘాలలో ఉన్న ఆర్టిజన్ కార్మికులు అందరూ కలిసి టీవీఏఈ జెఎసి గా ఏర్పడి, కార్మికుల సమస్యల మీద పోరాడాలని నిర్ణయించడం జరిగింది. అందుకే మార్చి 10 రోజున నా ఎస్పీడీసీఎల్ ఆఫీసు ముందు హైదరాబాద్ లో మహాధర్నా కు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డివిజన్ హెచ్82 యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ వెంకటయ్య,జేఏసీ నాయకులు లక్ష్మయ్య,చంద్రకాంత్,చుక్కయ్య శ్రీరాములు,యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం

శుభాకాంక్షలు తెలిపిన బి. విట్టల్



**కూకట్ పల్లి,మార్చి 08 (క్రైమ్ మిర్రర్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బి. విట్టల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవ సందర్భంగా సిఎంసి మున్సిపల్ పారిశుధ్య మహిళా కార్మికులకు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విట్టల్ మాట్లాడుతూ నేటి మహిళలు దేనికోసం భయపడాల్సిన అవసరం లేదని, అన్ని రంగాలలో అభివృద్ధిలో దూసుకుపోవాలని పిలుపునిచ్చారు. పిల్లల పెంపకం నుంచి మొదలుకుంటే సంస్కృతి సంప్రదాయాలను తరతరాలకు అందిస్తే గొప్ప అదృష్టం మహిళలకు దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్, కళ్యాణ్, సిఎంసి మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు హెచ్‌పీవీ టీకా రక్షణ

## లక్షెట్టిపేటలో వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే



**మంచిర్యాల మార్చి 8 (క్రైమ్ మిర్రర్):** రాబోయే తరాల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా 14 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలందరికీ హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఆదివారం లక్షెట్టిపేట మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుతో కలిసి ఆయన హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. 14 ఏళ్లు నిండిన బాలికలకు తల్లిదండ్రుల సమక్షంలో, వారి అనుమతితో టీకా అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని, దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల పరిష్కారంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. మార్చి 6వ తేదీకి ముందు అందిన ధ్రువపత్రాలు, భవన నిర్మాణ అనుమతులు, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి దరఖాస్తులను తక్షణమే క్లియర్ చేయాలని అధికారులకు ఆదేశించారు. అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అందేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. సమర్థవంతమైన పాలన కోసం స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా తాగునీరు అందేలా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గృహజ్యోతి, పింఛన్లు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో అందేలా చూస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలో రహదారుల విస్తరణ, అక్రమ నిర్మాణాల తొలగింపు, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు వెల్లడించారు. అనంతరం లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 4, 10 వార్డుల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్, చైర్‌పర్సన్ దొంత అంజలి, వైస్ చైర్‌పర్సన్ రాజేశ్వరి తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## విద్యుత్ లో వోల్టేజ్ సమస్య పరిష్కారించిన కుల్కచర్ల గ్రామ సర్పంచ్ వార్వాళ్ళ అంజిలయ్య

**పై మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని అంగడి బజార్ ఏరియాలో ఉన్నటువంటి విద్యుత్ లోవోల్టేజ్ సమస్య పరిష్కారం కొరకు విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడి ఆదివారం సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ వార్వాళ్ళ అంజయ్య మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ ప్రజల అవసరాల రీత్యా ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు..పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరం కలిసి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములం అవుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బృంగి హరికృష్ణ, వార్డు సభ్యుల గాదె మహిపాల్ ముదిరాజ్, నీరటి కర్ణయ్య, నారాయణ, పరమేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు..

## మహిళా కానిస్టేబులను సన్మానించిన కుల్కచర్ల ఎస్ఐ వి రమేష్ కుమార్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళా కానిస్టేబులను అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆదివారం కుల్కచర్ల ఎస్సై వి రమేష్ కుమార్ సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు సమాజంలో అభివృద్ధిలోనే కాకుండా పోలీస్ శాఖలో కూడా ధైర్యంగా సేవలు అందిస్తూ ప్రజల భద్రత కోసం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మహిళా పోలీస్ సిబ్బంది ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ సమాజంలో మహిళల భద్రత కోసం శక్తివంతమైన పాత్ర గురించి అవగాహన కల్పించడంలో కీలకంగా పనిచేయాలని వారు తెలిపారు. మహిళా దినోత్సవ సందర్భంగా కుల్కచర్ల మండలంలోని అన్ని మహిళా సంఘాల ప్రతినిధులకు కుల్కచర్ల పోలీస్ స్టేషన్ తరపున శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. మహిళల భద్రత కోసం ఎల్లప్పుడూ పోలీస్ శాఖ కట్టుబడి ఉంటుందని వారు తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళా పోలీస్ కానిస్టేబుల్ మేహజాబిన్, మహాదేవి శ్రీలత అలాగే మహిళా హోంగార్డ్ రామేశ్వరుని పూలమాలలతో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఖాజా, వెంకటయ్య పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం నుండి శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని బండవెల్కిచెర్ల గ్రామంలో ఏకశిలాపై వెలసిన శ్రీ పాంబండ రామలింగేశ్వర బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభించడం జరిగిందని ఈఓ బాల నరసయ్య ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం మొదటి రోజు ప్రజారోహణ గణపతి హోమం తో ప్రారంభించడం జరిగిందని వారు సూచించారు. ఈ కార్యక్రమం మార్చి 8 ఆదివారం మార్చి 19 ఉగాది వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఈ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు పాండు శర్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా మెగా మహిళా రైతు మేళా

**ఆరు వేల మంది మహిళా రైతుల హాజరు.. పాల్గొన్న మంత్రులు తుమ్మల,దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,సీతక్క**

**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం క్రీడా ప్రాంగణం లో రెండు రోజుల పాటు జరగనున్న మెగా రైతు మేళా ప్రారంభమైంది. పీ జే టీ ఏ యూ, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, రాష్ట్ర వ్యవసాయ శాఖలు సంయుక్తం ఈ మేళా ని నిర్వహిస్తున్నాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ని పురస్కరించుకొని, 2026 ని అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరం గా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన నేపథ్యం లో ఈ మేళాని ఏర్పాటు చేసారు. రాష్ట్రం నలుమూలలనుంచి పెద్ద సంఖ్యలో రైతులు, మహిళా రైతులు, వ్యవసాయ రంగ నిపుణులు, వ్యవసాయ విద్యార్థులు ఈ మేళాకి హాజరు అయ్యారు. ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి నేత్రత్వం లోని తమ ప్రభుత్వం వ్యవసాయం, రైతాంగ సంక్షేమమే ఊపిరిగా నిరంతరం పని చేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ప్రపంచంలోనే తెలంగాణా రైతుని తలెత్తుకుని నిలబడేలా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశం లో ఆనాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ తర్వాత తమ నేత రాహూల్ గాంధీ అలోచనకి అనుగుణం గా సుమారు 25 లక్షల మందికి సుమారు 21 వేల కోట్ల రూపాయల రుణ మాఫీ చేసామన్నారు. గత ప్రభుత్వం లో ఆగిపోయిన రాయితీ విత్తనాలు, వ్యవసాయ యాంత్రీకరణ వంటి పథకాల్ని పునరుద్ధరించి ప్రారంభిస్తున్నామని తుమ్మల వివరించారు. 500 కోట్ల రూపాయల తో పునరుద్ధరించిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో మహిళా రైతుల కే పెద్ద పీటవేస్తున్నామన్నారు. భవిష్యత్తులో మహిళలకే డ్రోన్ లు అందిస్తామని తెలిపారు. పంటమార్పిడి, సహజ వ్యవసాయ విధానాలని విరివిగా ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతి జిల్లాలో ఆయిల్ పాం పరిశ్రమని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం రాగానే మూడు కొత్త వ్యవసాయ కళాశాలలు ఏర్పాటు చేసామని తెలిపారు. రైతు వేదికల ద్వారా రైతులకి అధునాతన టెక్నాలజీలపై అవగాహన కలిపిస్తున్నామని వివరించారు. రైతు లు తమ ఉత్పత్తులకి విలువ జోడింపు కి తోడ్పడే టెక్నలాజీలని, యాంత్రీకరణల్ని ప్రోత్సహిస్తున్నామని తుమ్మల నాగేశ్వరరావు వివరించారు. అధునాతన నైపుణ్యాలు,టెక్నాలజీలని ఉపయోగించుకొని ప్రజల అవసరాలకి సరిపడా అహారధాన్యాలని రైతులు పండించాలని రాష్ట్ర ఐ.టీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. అలాగే భూసార



పరిరక్షణ, పంటల వైవిధ్యీకరణ ల పై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టా లని సూచించారు. ప్రపంచం లో ఎక్కడ యుద్ధం జరిగినా మన పైన కూడా ప్రభావం పడుతున్న విషయాన్ని గమనించి ఆహారధాన్యాల విషయం లో స్వావలంబన సాధించాలన్నారు. కొత్త వంగడాలు,టెక్నాలజీలని అందుబాటులోకి తీసుకొని వచ్చి వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతులకి అసమాన సేవ చేస్తున్నదని శ్రీధర్ బాబు ప్రశంసించారు. మెగా రైతు మేళా నిర్వహిస్తున్నందుకు జయశంకర్ యూనివర్సిటీని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి ధనసరి అనసూయ సీతక్క అభినందించారు. రైతులకు ఉపయోగపడే స్టాళ్లను ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలియ చేసారు. ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరాన్ని మహిళా రైతు సంవత్సరంగా ప్రకటించిందన్నారు. అందరికీ అత్యంత అవసరమైనది ఆహారమని అది అందరికీ అందుబాటులో ఉండాలంటే ఆహారధాన్యాల ఉత్పత్తి పెరగాలన్నారు. ఆహార ఉత్పత్తిలో మహిళలది ప్రధాన పాత్ర అని, 60 నుంచి 80 శాతం మంది మహిళలు వ్యవసాయంలో పనిచేస్తున్నారని అన్నారు. విత్తనాలు నాటిన నుంచి పంట కోసి ఇంటికి చేర్చే దాకా ఆడబిడ్డలు చెమటోడ్చుతారని వివరించారు. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని అయినా మహిళల శక్తికి తగ్గ గౌరవం దక్కడం లేదు సీతక్క అభిప్రాయ పడ్డారు. మహిళలను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో మహిళలకు భాగస్వామ్యం కల్పించేందుకు తమ ప్రభుత్వం ఎన్నో పనులు చేస్తోందని వివరించారు. రైతాంగ సంక్షేమానికి తెలంగాణా ప్రభుత్వం అసమాన కృషి చేస్తున్నదని భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి డైరక్టర్ జనరల్ ఎం.ఎల్.జాట్ అన్నారు. కొత్త టెక్నాలజీలని రైతాంగాని కి అందుబాటులోకి తీసుకొని రావడం లో తెలంగాణా ఇతర రాష్ట్రాలకి మార్గదర్శకం గా ఉందన్నారు. స్వయాన రైతే వ్యవసాయ శాఖా మంత్రి గా ఉండటం ప్రశంసనీయమని అన్నారు. పర్యావరణాన్ని,



జీవ వైవిధ్యాన్ని పరిరక్షించుకోవడం కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని సూచించారు. ఆయిల్ పాం లో తెలంగాణా అద్భుత ప్రగతి సాధిస్తోందని ఇది మారుతున్న పంటల సరళికి మంచి రుజువన్నారు. పంటల వైవి ధ్యీకరణ, కొత్త టెక్నాలజీలని అమలు చేయడం, రైతాంగాన్ని మార్కెట్ లకి అనుసంధానం చేయడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రం లో ఉన్న ఎనిమిది ఐకార్ సంస్థలు, రెండు ప్రాంతీయ కేంద్రాలు రాష్ట్ర ప్రభుత్వం, పీ జే టీ ఏ యూ ల తో కలిసి పని చేయడానికి నిరంతరం సిద్ధం గా ఉన్నాయని తెలిపారు. భారతదేశ వ్యవసాయ రంగం లో మహిళల వాటా సుమారు 58 శాతం అని పీ జే టీ ఏ యూ ఉప కులపతి అల్దాస్ జానయ్య అన్నారు. తమ విశ్వవిద్యాలయం లో బోధన సిబ్బంది లో 50 శాతం మహిళలున్నారని, వ్యవసాయ విద్యనభ్యసించే విద్యార్థులలో 70 శాతం అమ్మాయేలనని వివరించారు. మహిళల రైతాంగానికి సాధికారిత కల్పించేందుకు ఈ మెగా రైతు మేళాని ర్వహిస్తున్నామన్నారు. రసాయన ఎరువులని మితిమీరి వాడటం వల్ల నేల ఆరోగ్యం చెడిపోవడం తో పాటు ప్రాణాంతక వ్యాధులు వస్తున్నాయని జానయ్య అన్నారు. కోటి మంది మహిళలని కోటేశ్వరులని చేయాలన్న ప్రభుత్వ లక్ష్య సాధన లో మహిళా రైతుల పాత్ర కీలకం అన్నారు. ఈ దిశగా మహిళా రైతులకి శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలని నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా 30 మంది మహిళా రైతులకి, ఆరుగురు వ్యవసాయ పాత్రికేయులకి మంత్రులు అవార్డులు అందచేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపి, ఉద్యాన శాఖ సంచాలకులు యాస్మీన్ బాషా, శాసనమండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ శాసన సభ్యులు టి. ప్రకాష్ గౌడ్, కోరమాండల్ ఎం. డి. శంకర సుబ్రహ్మణ్యం, ఐకార్ సంస్థల అధికారులు పాల్గొన్నారు.




## మహిళా దినోత్సవం సందర్భంగా పీసీఓడీ అవగాహన కార్యక్రమం

**ఉచిత స్క్రీనింగ్‌కు మహిళలు ముందుకు రావాలి**

**బీజేపీ సీనియర్ నేత కంచి మహేందర్**

**కూకట్ పల్లి,మార్చి 08 (క్రైమ్ మిర్రర్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మహిళల్లో పెరుగుతున్న పీసీఓడీ (పాలీసిస్టిక్ ఓవరీ డిసీజ్) సమస్యపై అవగాహన కల్పించడంతో పాటు ఉచిత ఆరోగ్య పరీక్షలు అందించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందన పొందింది. మెగ్నా కార్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జింకల్‌వాడ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన పీసీఓడీ అవగాహన, స్క్రీనింగ్ కార్యక్రమంకు బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా సభ్యురాలు డా. విజయ భవాని నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమాన్ని మెగ్నా కార్టా ఫౌండేషన్, బ్లూమింగ్ ఫ్యూచర్ వాయిస్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య సమస్యలను సమాజం ఎంతో బాధ్యతగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం చాలా మంది మహిళలు జీవనశైలి మార్పులు, ఒత్తిడి, ఆహారపు అలవాట్ల కారణంగా పీసీఓడీ వంటి సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. ఈ వ్యాధి గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల అనేక మంది మహిళలు సమస్యను నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స పొందవచ్చని ఆయన సూచించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, ముఖ్యంగా యువతులు మరియు మహిళలు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా ఉచిత పీసీఓడీ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జింకల్‌వాడ కమ్యూనిటీ హాల్‌లో వచ్చే రెండు ఆదివారాలు --- మార్చి 15, 2026 మరియు మార్చి 22, 2026 తేదీలలో ఈ ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని మహిళలు వినియోగించుకొని ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, యువతులు, వైద్య నిపుణులు మరియు సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం సార్థకంగా సాగింది.

## దిశా ఉమెన్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దిశా ఉమెన్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ మరియు శ్రీ టీవీ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి ఖమ్మం నగర మేయర్ నీరజ ఖమ్మం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య సిఐ అంజలి మాజీ ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ డౌలే లక్ష్మీ ప్రసన్న 56 డివిజన్ కార్పొరేటర్ పైడిపల్లి రోహిణి మాట్లాడుతూ మహిళలందరూ అన్ని రంగాలలో ముందుండాలని అదే విధంగా మగవారితో సమానంగా ఉంటున్నారని అయినా కూడా వివక్షకు గురి అవుతూనే ఉంటుందని గురి కాకుండా సమాజంలో ఒక ప్రత్యేక గుర్తింపు గా ఉండాటని కి కృషి చేయాలని సందర్భంగావారు అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కూరపాటి ప్రదీప్ నాగేశ్వరరావు జూబ్లీ క్లబ్ సెక్రటరీ డాక్టర్ సురేందర్ రేడియాలజిస్ట్ బోడెపూడు రాజ దిశా ఉమెన్ ఫౌండర్ చైర్మన్ మాచర్ల నాగమణి వైస్ ప్రెసిడెంట్ వసంత రెడ్డి రాజశ్రీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.





## మంత్రినీ కలిసిన కాంగ్రెస్ నాయకులు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కాంగ్రెసు పార్టీ నాయకులు ఆదివారం రోజున రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైదరాబాదులో ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా మండలంలోని కాజ్వేలకు, పెండింగ్లో ఉన్న బీటీ రోడ్లు,అదేవిదంగా వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలనీ కోరడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వెంకట్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ జన్నాయకోడె నగేష్,కాంగ్రెస్ నాయకులు నోముల వెంకట్ రెడ్డి,దొంతరబోయిన భాస్కర్, పైల్ల మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యల పరిష్కార దిశగా అడుగులు

**ఏడో వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి**

**చౌటుప్పల్,మార్చి 08,క్రైమ్ మిర్రర్ :** వందరోజుల పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఏడో వార్డులో ఉన్నటువంటి డ్రైనేజీ సమస్యల మీద కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఏడవ వార్డు ఎంఆర్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నుండి చాడ ముత్యాలు, కర్నాటి లింగస్వామి ఇంటి మీదుగా 18 వ వార్డు వరకు కాలనీ సమస్యలను వార్డు నాయకులతో కలిసి పరిశీలించారు. త్వరలోనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తానని తెలిపారు. వార్డు అభివృద్ధి తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు లందగిరి యాదయ్య, ఐలయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.